




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








సంపుటి : 23 | సంచిక : 207 | ది. 21-10-2024 | విజయవాడ | సోమవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## త్యాగాలు చేయకుండా గొప్ప నాయకులం కాలేం: సీఎం రేవంత్‌రెడ్డి





**హైదరాబాద్,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** జీవితంలో రిస్క్ లేకుండా గొప్ప విజయాలు సాధించలేమని.. త్యాగాలు చేయకుండా గొప్ప నాయకులం కాలేమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలని చెప్పారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో నిర్వహించిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. "మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్‌సింగ్, పీవీ నరసింహారావు సహా ఎంతోమంది నాయకులు మనందరికీ ఆదర్శం. నాయకత్వ లక్షణాలను వారి నుంచే నేర్చుకున్నాను. నాయకులు డబ్బు, సమయం, వ్యక్తిగత జీవితం.. ఇలా అన్నీ త్యాగం చేయాలి. మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలి. సిగ్గుపడకుండా ప్రజలతో మమేకమవ్వాలి. ఐఎస్‌బీలో ఉన్న వారంతా తెలంగాణ, దేశానికి అంబాసిడర్లు. హైదరాబాద్‌ను 600 మిలియన్ సిటీగా మార్చేందుకు మీ అందరి సహకారం కావాలి. తెలంగాణను ఇతర రాష్ట్రాలతో

- 2లో

## ఏపీలో అధికారులు... ఏం చేయాలన్నా.. వణికిపోతున్నారు..!



**విజయవాడ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** ఏ ప్రభుత్వానికైనా అధికారులు కీలకం. ముఖ్యంగా ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు అత్యంత కీలకం. సర్కారు చేపట్టే కార్యక్రమాలు ఏ ప్రభుత్వానికైనా అధికారులు కీలకం. ముఖ్యంగా ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు అత్యంత కీలకం. సర్కారు చేపట్టే కార్యక్రమాలు.. తీసుకునే నిర్ణయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సింది వారే. అయితే.. ఇప్పుడు కూటమి సర్కారు హయాంలో ఏం చేయాలన్నా.. అధికారులు వణికి పోతున్నారు. నిజానికి ఒకప్పుడు కూడా ఇలాంటి పరిస్థితినే రాష్ట్రం ఎదుర్కొంది. 2012లో జగన్‌పై కేసులు నమోదయ్యాయి. దీనికి సమాంతరం.. అప్పటి ఐఏఎస్ అధికారులపైనా సీబీఐ కేసులు పెట్టింది. చాలా మంది అధికారులు జైళ్లకు కూడా వెళ్లారు. దీంతో తర్వాత కొలువుదీరిన రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాల్లో ఉన్నతాధికారులు వణికి పోయిన పరిస్థితి కనిపించింది. ఎవరూ ఏ పనినీ స్వతంత్రంగా చేయలేదు. అంతేకాదు.. సీఎం మౌఖికంగా చెప్పిన వాటిని కూడా చేయలేదు. రాత పూర్వకంగా ఇస్తే తప్ప చేయబోమని కొందరు చెప్పారు. దీంతో పనులు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. దీనికి కారణం.. తదుపరి వచ్చే ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుంటే.. తమ కెరీర్ దెబ్బతింటుందన్న భావనే! కట్ చేస్తే.. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఏపీలో మరోసారి వచ్చింది. వైసీపీ హయాంలో పనిచేసిన అధికారులపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. గనుల శాఖ ఎండీ వెంకట రెడ్డి నుంచి అప్పటి ఐపీఎస్‌లపై విచారణలు సాగుతున్నాయి. వీరిపై నేరాలు రుజువైతే.. జైలు తప్పదన్న వాదన కూడా బలంగా వినిపి స్తోంది. ఈ ప్రభావం ప్రస్తుత కూటమి సర్కారుపైనా పడింది. సీనియర్ అధికారులు ఎవరూ.. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. దీనికి ఉదాహరణ.. తాజాగా సీఎం చంద్రబాబు అడిగిన ప్రశ్న. కూటమి ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రాలపై ఇప్పటి వరకూ ఏం చర్యలు తీసుకున్నారో నివేదించాలని ఉన్నతాదికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కానీ, ఎవరూ ముందుకు రాలేదు. శ్వేతపత్రాలు ఇచ్చి మూడు మాసాలైనా.. ఇప్పటి వరకు అధికారులు వాటి జోలికి పోలేదు. దీనికి కారణం.. తదుపరి వచ్చే ప్రభుత్వం తమను టార్గెట్ చేస్తే.. పరిస్థితి ఏంటన్న భావన వారిలో ఉంది. అందుకే.. చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించిన శ్వేతపత్రాలు.. ఇప్పటికీ కప్‌బోర్డులో అలానే ఉన్నాయి. నిజానికి అప్పట్లో భూములు, గనులు, ఆర్థికం, పరిశ్రమలు, పోలవరం, సాగునీటి రంగం, ఇంధనం, శాంతిభద్రతలు, ఎక్సైజ్, అమరావతి తదితర అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశారు. వాటిలో అవినీతి జరిగిందన్నారు. కానీ, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు పక్కన పెట్టారు. సో.. దీనికి కారణం వారు హడలి పోతుండడమే. ఈ నేపథ్యంలో చంద్రబాబు వారికి భరోసా ఇవ్వడమో.. లేక స్వతంత్రత ఇవ్వడమో చేయాలి. లేకపోతే.. మరో నాలుగేళ్లయినా.. అవిఅక్కడే ఉండిపోతాయి.

## మోదీ, పవన్ కు చంద్రబాబు బిగ్ ఆఫర్- కీలక మలుపు..!!



**విజయవాడ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** ఏపీలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. మూడు పార్టీల కూటమి ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంటోంది. జమిలి ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. చంద్రబాబు సైతం ఇప్పటికే జమిలికి మద్దతు ప్రకటించారు. ఎన్డీఏ సమావేశం తరువాత పార్టీ నేతలతో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. వచ్చే ఎన్నికల కోసం నేతలకు సమాయత్తం చేస్తున్నారు. ఇదే సమయంలో పొత్తుల పైనా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారుతున్నాయి. చంద్రబాబు వ్యాఖ్యలతో కూటమిలోని మూడు పార్టీల పొత్తు కొనసాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షిస్తున్నారు. తాజాగా పార్టీ నేతల సమావేశంలో మూడు పార్టీల ఐక్యత గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. మూడు పార్టీల కేడర్ కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. గుజరాత్ లో.. కేంద్రంలో మోదీ వరుస అధికారం దక్కించుకోవటం వెనుక సక్సెస్ గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లోనూ కలిసే వెళ్లాలంటూ చంద్రబాబు ప్రతిపాదించారు. మిత్రపక్షాలను కలుపుకొని వెళ్లాలని పార్టీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచించారు. కూటమిగా ఉంటేనే బలం ఉంటుందని తేల్చి చెప్పారు. బీజేపీ సిద్దమేనా తాజాగా జరిగిన ఎన్నికల సమయంలోనూ మూడు పార్టీల పొత్తు ఖరారులో పవన్ కీలక పాత్ర పోషించారని చంద్రబాబు స్వయంగా వెల్లడించారు. మొత్తం 164 సీట్లను కూటమి గెలుచుకుంది. అధికారంలోకి వచ్చిన తరువాత కూడా మూడు పార్టీల మధ్య సఖ్యత అదే విధంగా కొనసాగుతోంది. చంద్రబాబు తన మంత్రివర్గంలో పవన్ కు మాత్రమే డిప్యూటీ సీఎం హోదా ఇచ్చారు. పవన్ నిర్ణయాలకు విలువ ఇస్తున్నారు. అదే విధంగా పవన్ సైతం చంద్రబాబు స్ఫూర్తిగానే పాలనా వ్యవహారాల ను తెలుసుకుంటానని స్పష్టం చేసారు. అటు కేంద్రంలోనూ ఈ సారి ఏపీ విషయంలో ప్రయార్టీ పెరిగింది. ఏపీకి నిధుల విషయంలోనూ సానుకూలంగా వ్యవహరిస్తున్నారు. పవన్ నిర్ణయం ఏంటి ఇక, ఏపీలో ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో పవన్ తన పార్టీని మరింత బలోపేతం చేసే ఆలోచన తో ఉన్నారు. వైసీపీ నుంచి కీలక నేతలను తమ పార్టీలోకి చేర్చుకున్నారు. స్థానిక సంస్థల్లో తమ పార్టీకి ప్రాధాన్యత ఉంటుందని కేడర్ కు చెబుతున్నారు. అయితే, ఇక డిప్యూటీ సీఎంగానే కొనసాగాల్సి ఉంటుందా అనే చర్చ కూడా మొదలైంది. పవన్ సీఎం కావాలనేది ఆయన మద్దతు దారుల కోరిక. బీజేపీ సైతం కేంద్రంలో సమీకరణాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుంది. దీంతో, ఇప్పుడు చంద్రబాబు వచ్చే ఎన్నికల గురించి ఇప్పుడే చేస్తున్న ప్రతిపాదనల పైన అటు బీజేపీ.. ఇటు జనసేన స్పందన ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## ఇంటర్ విద్యార్థిని మృతిపై సీఎం చంద్రబాబు విచారం

- ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణకు ఆదేశాలు
- నేరస్తుడికి మరణ శిక్ష స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులకు సూచన
- మహిళలపై అఘాయిత్యాలు చేసేవారికి ఈ శిక్ష ఒక హెచ్చరికలా ఉండాలన్న సీఎం



**అమరావతి,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** ప్రేమోన్మాది దాడిలో ఇంటర్ విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దారుణంపై ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణకు ఆదేశించారు. కడప జిల్లా బద్వేల్ లో ఇంటర్ విద్యార్థినిపై ఓ యువ కుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన విషయం తెలిసిందే. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఇంటర్ విద్యార్థినిని స్థానికులు ఆసుపత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ యువతి కన్నుమూసింది. విద్యార్థినిపై దాడి విషయం తెలిసి సీఎం చంద్రబాబు శనివారం నుంచి అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ, చికిత్స గురించి తెలుసుకున్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువతి ఒక దుర్మార్గుడి దుశ్చర్యకు బలికావడం విచారకరమని అన్నారు. కేసు విచారణకు సంబంధించి అధికారులకు సీఎం ప్రత్యేక సూచనలు చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడమంటే హంతకుడిని త్వరగా, చట్టబద్ధంగా శిక్షించడమే అన్నారు. నేరస్తుడికి మరణశిక్ష స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడే వారికి ఓ హెచ్చరికలా ఉండేలా ఈ నేరస్తుడికి శిక్ష పడాలని సీఎం చంద్రబాబు చెప్పారు.







## వార్తాప్రభ - పంచాంగం

**21-10-2024 సోమవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : పంచమి 02.30 వరకు
నక్షత్రం : రోహిణి 06.50 వరకు, మృగశిర 05.50 వరకు
వర్జ్యం : 10.33 నుండి 12.01 వరకు
దుర్ముహూర్తం : 12:10 నుండి 12.56 వరకు
రాహుకాలం : 09.06 నుండి 10.33 వరకు
మంచి సమయం : 09.25 నుండి 10.57 వరకు
సూర్యోదయం : 5.57 కి
సూర్యాస్తమయం : 5.39 కి

## త్యాగాలు చేయకుండా గొప్ప నాయకులం కాలేం: సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పోల్చను. న్యూయార్క్, లండన్, పారిస్‌తో పోల్చాలనుకుంటాను. మీరంతా తెలంగాణలో 2, 3 ఏళ్లు పనిచేయాలి. మా ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల తరహాలో మంచి జీతాలు ఇవ్వలేకపోవచ్చు. కానీ.. మంచి సవాళ్లు, జీవితానికి సరిపడా నాలెడ్జ్ అందిస్తుంది. దురదృష్టవశాత్తు ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణపతకాలు గెలవలేకపోయింది. అక్కడ అత్యధిక పతకాలు గెలవడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. వ్యాపారాల్లో రాణిస్తున్న వారు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలి"అని రేవంత్ పిలుపునిచ్చారు.

## తాడేపల్లి ప్రెస్-క్లబ్ నూతన అధ్యక్షుడిగా జొన్న వెంకటేష్

● ప్రధాన కార్యదర్శిగా టి.నాగిరెడ్డి ఎన్నిక




**తాడేపల్లి,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** స్థానిక ప్రెస్-క్లబ్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా జొన్న వెంకటేష్(రాజ్ న్యూస్), ప్రధాన కార్యదర్శిగా టి. నాగిరెడ్డి ( సాక్షి ) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటివరకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా సేవలందించిన టి.నాగిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా, గౌరవాధ్యక్షుడిగా జొన్న రాజేష్, కోశాధికారిగా పి.సుబ్రహ్మణ్యం,ఉపాధ్యక్షుడిగా కె.కమల్,సంయుక్త కార్యదర్శి గా కిషోర్,కార్యవర్గ సభ్యులుగా వి.రత్నప్రసాద్,సందీప్,ప్రదీప్ లు ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ సభ్యులు నాగేశ్వర రావు ( టి.ఎన్.ఆర్.) శ్రీనివాసరావు, మురళీ, రాంబాబు,బాబు,పాల్గొన్నారు



ముసునూరు మండలం, గోపవరం గ్రామానికి చెందిన మాచిరెడ్డి నాగేంద్రరావు కుమార్తె వివాహానికి రాష్ట్ర గృహ నిర్మాణం మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి హాజరై నూతన వధువును ఆశీర్వదించిన చిత్రం
**–నూజివీడు,అక్టోబరు 20 (వార్తాప్రభ) :**

## ప్రతిష్ఠాత్మకంగా పల్లె పండుగ



**కాజులూరు,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పల్లె పండుగ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం, కోలంక గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ శంఖుస్థాపనలు చేయడం జరిగింది. వివిధ అభివృద్ధి కార్యక్రమాలుకు శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాజులూరు మండలానికి రూ.3 కోట్ల 34 లక్షలు పల్లె పండుగ కార్యక్రమం కింద రోడ్డు పనులు ఈనెల 14వ తేదీ నుండి 20వ తారీకు వరకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. కోలంక గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద రూ.16 లక్షలతో సి సి రోడ్లు పనులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో కాజులూరు మండల అభివృద్ధి అధికారి రాంబాబు,కోలంక గ్రామ సర్పంచ్ గుబ్బల స్వప్న, సదరు మండలాల , గ్రామాల ప్రభుత్వ అధికారులు,స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిష్ఠాత్మకంగా పల్లె పండుగ

**కాజులూరు,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పల్లె పండుగ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం, కోలంక గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ శంఖుస్థాపనలు చేయడం జరిగింది. వివిధ అభివృద్ధి కార్యక్రమాలుకు శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాజులూరు మండలానికి రూ.3 కోట్ల 34 లక్షలు పల్లె పండుగ కార్యక్రమం కింద రోడ్డు పనులు ఈనెల 14వ తేదీ నుండి 20వ తారీకు వరకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. కోలంక గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద రూ.16 లక్షలతో సి సి రోడ్లు పనులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో కాజులూరు మండల అభివృద్ధి అధికారి రాంబాబు,కోలంక గ్రామ సర్పంచ్ గుబ్బల స్వప్న, సదరు మండలాల , గ్రామాల ప్రభుత్వ అధికారులు,స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.





## క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించాలి - మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం నగరంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయ అడ్మిన్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో సచివాలయ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైందని, పింఛన్ల పంపిణీ సజావుగా సాగేందుకు వారు ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. సచివాలయానికి అడ్మిన్ నాయకుడు లాంటివాడని, సచివాలయంలోని మిగిలిన సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ బందరు అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. బందరును ఒక ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడానికి నా బంగారు బందరు కార్యక్రమంతో శ్రీకారం చుట్టామని, నగరంలోని ప్రతి డివిజన్ ను స్వచ్ఛ డివిజన్ గా తయారు చేయడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని, ఆ దిశగా సచివాలయ ఉద్యోగులు పనిచేస్తూ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రతి సచివాలయ ఉద్యోగి వారి పరిధిలోని సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని, అందుకు ప్రతిరోజు వారు క్షేత్రస్థాయిలో సందర్శించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు.సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, అంగన్వాడి, మున్సిపాలిటీ పాఠశాలలకు మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన నిధులను సమకూరుస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, దానిని సద్వినియోగం చేసుకునే విధంగా పట్టభద్రులకు ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్పర్సన్ గొర్రెపాటి గోపీచంద్, కూటమి నాయకులు బండి రామకృష్ణ, ఇలియాజ్ బాషా, పల్లపాటి సుబ్రహ్మణ్యం, తలారి సోమశేఖర్, పలువురు కార్పొరేటర్లు, సచివాలయ అడ్మిన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ జన్మదినం సందర్భంగా అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొండాపూర్ డివిజన్ పరిధిలోని మస్జీద్ బండ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్,ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## కార్పొరేషన్ ప్రధాన మరియు జోనల్ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

● విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర వెల్లడి



**విజయవాడ పశ్చిమ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** విజయవాడ నగరపాలక సంస్థ సంబంధిత ఫిర్యాదులను ప్రజలు ప్రధమ మరియు జోనల్ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో దరఖాస్తు చేసుకోగలరని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధమ మరియు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మూడు జోనల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారని, ప్రజలు ఉదయం పదిగంటల నుండి తమ ఫిర్యాదులను అందజేయొచ్చని ఈ ప్రకటనలో కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్





**విజయవాడ పశ్చిమ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం ఉదయం ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం ఎంజీ రోడ్డు నందు పర్యటించి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకుల ఏర్పాట్లను పరిశీలించారు. అక్టోబర్ 21, 2024న జరిగే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు పార్కింగ్, గ్రౌండ్ అరేంజ్మెంట్స్, పెరేడ్ మార్కింగ్ ట్రాక్స్, త్రాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూసుకునేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేడుకలో పారిశుద్ధ్య నిర్వహణ పక్కగా జరగాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు, ఇంజనీరింగ్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మంజునాథ జ్యూయలరీ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అడ్డగూడూర్,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా లో నూతనంగా నిర్మించిన శ్రీ మంజునాథ జ్యువెలరీ షాప్ ను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు . ఈ సందర్భంగా జ్యూయలరీ షాప్ యజమాని మడ నవీన్ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే మందుల సామేలను ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, ఇటికాల చిరంజీవి, బొమ్మగాని లక్ష్మయ్య,నిమ్మనగోటి జోజి ,పాశం చిత్తలూరి సోమన్న ,బాలెంల విద్యాసాగర్ ,పూలపల్లి సోమిరెడ్డి , గూడెపు పాండు, గూడెపు బాబు బాలెంల సైదులు, బాలెంల సురేష్, బాలెంల జనార్ధన్,గూడెపు బాబు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న కాపు సద్భావన సంఘం కార్తీక వన సమారాధనకు తరలిరండి : అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు



**కాకినాడ రూరల్, అక్టోబరు 20 (వార్తాప్రభ) :** కాకినాడ కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటవ తేదీన ఎన్ఎఫ్ సి ఎల్ రోడ్డు భవాని నగర్ శుభం కాపు కళ్యాణ మండపంలో నిర్వహించే కార్తీక వన సమారాధనకు తరలిరావాలని అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు పిలుపు ఇచ్చారు. ఆదివారం సాయంత్రం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులు నూకల బలరాం, తుమ్మల కామరాజు, దొడ్డిపట్ల అప్పారావు, మాధవరపు వీర వెంకట సత్యనారాయణ, లంక రామ్మోహన్ రావు , నిమ్మకాయల వెంకటేశ్వరరావులకు కండువా వేసి అధ్యక్షుడు వాసిరెడ్డి సద్భావన సంఘంలోకి ఆహ్వానించారు.ఈ సమావేశంలో అధ్యక్షుడు వాసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికైన కాపు ప్రజా ప్రతినిధులు శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, మంత్రులను వనభోజనం మహోత్సవంలో ఘనంగా సత్కరించి సన్మాన పత్రాలు అందజేయడం జరుగుతుందని దాసు చెప్పారు.కాకినాడ జిల్లా కాపు,తెలగ,బలిజ, ఒంటరి సోదరీ సోదరీమణులు కుటుంబ సమేతంగా వన భోజన మహోత్సవంలో పాల్గొనాలని ఆయన కోరారు.ముఖ్యంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో డిసెంబర్ ఒకటో తేదీన దయచేసి ఆదివారం కాపు వనభోజనాలు ఏర్పాటు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు బసవ ప్రభాకర్ రావు, మాధవరపు పట్టాభి రామయ్య,సీతయ్య దొర,సిద్ధు నూకరాజు,కొప్పిసెట్టి శ్రీను,కోన ఉమేష్, బిందాన సురేష్,ముమ్మిడి సత్యనారాయణ,గొల్లపల్లి లక్షణరావు, బాజీ బోయిన వెంకటేష్ నాయుడు,రంగా నాయకులు,దామిసెట్టి శ్రీనివాస్, కర్ణాసుల సత్యనారాయణ కాపు సద్భావన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అక్టోబరు 31న శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం



**తిరుమల,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 31వ తేదీన 'దీపావళి ఆస్థానాన్ని' టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది.దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

**ఆర్జిత సేవలు రద్దు..** దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 31న తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

# గణపవరంలో ఇసుక మాఫియా

● గణపతి గట్టు సమీపంలో అక్రమంగా ఇసుక డంపింగ్ ● అక్రమార్కులకు వరంగా మారిన నూతన ఇసుక పాలసి

**ఇసుక నూతన పాలసీ విధానం అధికార పార్టీ నాయకులకు వరంగా మారింది.ఇసుక ఉచిత పాలసీ విధానం ఇసుక అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తోంది.ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గంలోని మైలవరం మండలంలోని గణపవరం గ్రామ పరిధిలో ఇసుక మాఫియా కు అడ్డు అదుపు లేకుండా పోయింది.ఉచిత ఇసుక పాలసీ వల్ల బుడమేరు వాగు ఘోషిస్తుంది. బుడమేరు వాగు నుంచి ఇసుక అక్రమార్కులు నిత్యం వందల టన్నుల ఇసుక లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు,జిల్లాలకు తరలించి లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు.అయినా సంబంధిత శాఖ అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పోలీసులు అప్పుడప్పుడు దాడులు చేస్తున్నప్పటికీ రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇసుక మాఫియా యాధేచ్ఛగా సాగుతోంది.**





**మైలవరం,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** జిల్లాలో మైలవరం, నియోజకవర్గంలోని మైలవరం, గణపవరం,జి.కొండూరు మండలంలోని చిన నందిగామ గ్రామాలలో బుడమేరు వాగు నుంచి ట్రాక్టర్ల తో రహస్య ప్రాంతం లో ఇసుక డంపింగ్ చేసి లారీల ద్వారా తరలిస్తున్నారు.మైలవరం మండలం లోని గణపవరం గ్రామ శివారు గణపతి గట్టు సమీపంలో ఇసుక డంప్ చేసి రాత్రి పూట లారీలలో హైదారాబాద్ తరలిస్తు న్నట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పేదోడికి ఇసుక అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని ప్రవేశపెట్టింది. అయితే ఈ పాలసీ అధికార పార్టీ నాయకులకు వరంగా మారింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.



# ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి. సి. భేరి



**హైదరాబాదు అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి జెరిపేటి జయపాల్ కి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బిసి సంక్షేమం కోసం అనేక సేవలు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంబిసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ అన్న ఇంకా అత్యున్నత పదవులు అధిరోహించాలని, బీసీల తరఫున బీసీల హక్కుల కోసం కృషి చేయాలని అన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో బీసీల నాయకుడిగా వర్ధిల్లాలని అన్నారు. బీసీల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి జెరిపేటి జైపాల్ అని అన్నారు. పేదల పట్ల పెన్నిధి అని అన్నారు. బీసీల పంచన నిలబడి వారి హక్కులను సాధించే విధంగా కృషి చేయాలని బీసీలను ఐక్యమత్యం చేయాలని అన్నారు. ఈ క్రమంలో ఆ దేవుడు మీకు పట్టు విడవని, అలసిపోని, సోలసిపోని ఆరోగ్యం ఇవ్వాలని అన్నారు. జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న యువజన బిసి నాయకులు రాజు రాంచందర్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ సీనియర్ జర్నలిస్ట్, శేరిలింగంపల్లి బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నరసింహ ముదిరాజ్, గచ్చిబౌలి శ్రీనివాస్ పటేల్, లక్ష్మీనారాయణ గౌడ్, అశోక్ గౌడు, కృష్ణ గౌడ్, రాజేష్ ముదిరాజ్,వడ్డెర సంఘం నాయకుడు కృష్ణ, రాములు, బీసీ సంఘాల నాయకులు మరియు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు శ్రేయోభిలాషులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శిల్పారామంలో ఘనంగా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 20 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఐఐఐ టి విద్యార్థులు డాక్టర్ టి.కె.సరోజ ఆధ్వర్యం లో సంగీత కచేరి నిర్వహించడం జరిగింది. సుస్వర,మధురిమా,అనుష్క,ప్రియాంష్,ఉదయ్ కుమార్ రాణాప్రతాప్,సోహం,వైష్ణవి మొదలైన వారు పాల్గొన్నారు.తరువాత కల్వచర్ల విజయలక్ష్మి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది.గణేశా పంచరత్న వినాయక కౌతం,దశావతార శబ్దం, బ్రహ్మాంజలి,హిమగిరి తనయే,సిరుతానవ్వులవాడు సిణక్క,శ్రీ దేవి నవరాత్రులు అంశాలను ప్రదర్శించారు.టీవీ ఆక్టర్ జె ఎల్ శ్రీనివాసులు, స్వాతి మీనన్ విచ్చేసి కళాకారులూ అభినందించారు.

# పల్లెలకు మహర్దశ-ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్ అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పాలనతో పల్లెలకు మహర్ధశ పట్టిందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు.ఎన్ డిఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా కాకినాడ రూరల్ కరప మండలం కొరిపల్లె,జడ్.భావారం, గొడ్డటిపాలెం , వలసపాకల,వేములవాడ గ్రామాలలో సుమారు 42లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పంతం నానాజీ శంఖుస్థాపనలు చేసారు. ఈ కార్యక్రమానికి గొడ్డటి పాలెం గ్రామ సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు అధ్యక్ష వహించగా ముఖ్య అతిథి ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల ధ్యేయమని పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా రూ.4,500కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు.రాబోయే ఆరు నెలల కాలంలో నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మంచి నీరు, రోడ్లు,డ్రైనేజీ వంటి అన్ని మౌలిక సదుపాయాలు రూ.12.6 కోట్లతో కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనుపమ,ఈవో పీ ఆర్ డి సలాది శ్రీనివాసరావు,ఏపీవో రమణ కుమార్,మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు,కో-ఆర్డినేటర్ కటకం శెట్టి బాబి, టిడిపి నాయకులు డా. చప్పిడి వెంకటేశ్వరరావు,నులుకుర్తి వేంకటేశ్వరరావు, కరప మండల జనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురళి,భోగి రెడ్డి కొండలరావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి గంగాధర్,పంచాయతీ కార్యదర్శి పంపన త్రిమూర్తులు,ఎంపీటీసీ పెద్దింశెట్టి సుజాత, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు వీరం రెడ్డి ముత్యాలరావు,మాజీ సర్పంచ్ మేడిశెట్టి పాపారావు,జనసేన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు నక్కా బ్రహ్మాజీ,నక్కా అంజిబాబు,నక్కా రాజబాబు,ఆలమూరు చిన్నారావు, గంజా జై రాంబాబు, కడియాల శీను బాబు,దాసరి ఏకలవ్యుడు,వారా వీరభద్రరావు,సవరపు సత్తిబాబు,కొత్తూరు దొరబాబు,వీరం రెడ్డి సందీప్,వార్డు మెంబర్స్ నక్క భవాని, నక్కా వీరబాబు,చోడ బత్తుల మణికంఠ,నక్కా గంగా భవాని,వాసంశెట్టి సురేష్,గంజా గోవిందరాజులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమ్మేళనం ను జయప్రదం చేయండి



## ■ తెలంగాణ గిరిజన సంఘం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 5న ఖమ్మం లో రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనం జరుగుతుందని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కున్సోత్ షణ్ముఖ్ తెలిపారు. గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగులోత్ ధర్మా ప్రధమ వర్ధంతి సందర్భంగా మంగపేట గ్రామం లో ప్రచార కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం నిరంతరం గిరిజన సంఘం పోరాడుతుందని అన్నారు, సమ్మేళనం విజయవంతం కోసం అందరూ సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు యూటీఎఫ్ నాయకులు గుగులోత్ భీమారావు , గుగులోత్ బాబూరావు,హాతీరం,జగన్ .జిల్లా నాయకులు అమర్సింగ్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ కమిటీల పేరుతో కాలయాపన చేయొద్దు

- ■ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి
- ■ సిపిఎం రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు





**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)** రాఘవపురం శాఖ మహాసభలు ఘనంగా నిర్వహించారు గ్రామంలో సిపిఎం శ్రేణులు భారీ ర్యాలీ కొనసాగించారు అనంతరం మహాసభల ప్రారంభ సూచికగా సిపిఎం సీనియర్ నాయకులు మురుపిటి రాములు పతాకావిష్కరణ చేశారు మురిపుటి రాములు అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పాల్గొన్నా సిపిఎం రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గారెంటీ ల పేరుతో అమలు కానీ వగ్ధానాలు ఇచ్చి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి అధికార పార్టీ వారిని కమిటీ లో పేర్లుగా ఉంచి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఇల్లు కట్టాలంటే కనీసం 10 లక్షల రూపాయలు ఒక ఇంటి అయ్యే అవకాశం ఉందని అర్హులైన ప్రతి ఒక్కరికి స్థలమున్నచోట పది లక్షల రూపాయలు ఇంటికి చొప్పున ఇవ్వాలని కోరారు 5000 మంది రైతులకు రుణమాఫీ కాలేదని రేషన్ కార్డు పేరుతో ఆధార్ కార్డు పేరుతో ఏదో ఒక వంక చూపి రైతులను మోసం చేయాలని రైతు భరోసా ఇంకా ఇవ్వలేదని ప్రతి పేద మహిళలకు 2500 ఇస్తానని చెప్పిన హామీ నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కమిటీ సభ్యులు కాత్రాల తిరుపతిరావు మండల కమిటీ సభ్యులు మద్దెబోయిన గోవర్ధన్ రాములు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు ఇబ్బంది లేకుండా డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి, రోడ్లను నిర్మిస్తాం - ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 20 (వార్తాప్రభ):**గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.దీనిపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా నవోదయ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని తెలిపారు. అదేవిధంగా కాలనీ లో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డుల ను వేయాలని,డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని,విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే నవోదయ కాలనీ లో పర్యటిస్తానని,నవోదయ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామనీ, త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని,డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని,కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామన్నారు. అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,డ్రైనేజి వ్యవస్థను,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు.నవోదయ కాలనీ లో అవసరమున్న చోట డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మంత్రి ప్రగడ సత్యనారాయణ,నవోదయ కాలనీ వాసులు వాసు,శేఖర్, రవి,వంశీ,సత్యం,భూపాల్ రెడ్డి,విజయ రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం జిల్లా గొర్లలో అదుపులోకొచ్చిన డయేరియా

■ ఈనెల 13 నుండి 15వరకు పెరిగిన డయేరియా కేసులు ■ గత నాలుగు రోజులుగా కేసుల నమోదులో భారీ తగ్గుదల ■ శనివారం నాడు నమోదయ్యింది ఒక్క కేసు మాత్రమే ■ డయేరియా వల్ల మరణించింది ఒక్కరే అని నివేదిక ■ డయేరియా ప్రబలడానికి కారణాలు, అదుపుచేయడంపై సమగ్ర సర్వే ■ తాగునీటి కాలుష్యమే వ్యాధి ప్రబలడానికి ప్రధాన కారణం ■ వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణబాబు

**అమరావతి, అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)**వైద్య ఆరోగ్య శాఖ, స్థానిక వైద్య సిబ్బంది పటిష్టమైన చర్యలు తీసుకోవడం వల్ల విజయనగరం జిల్లా గుర్లలో డయేరియా అదుపులోకొచ్చిందని ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఆయన వివరాలతో కూడిన సమాచారం అందించారు. వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు డయేరియా ప్రబలిన వెంటనే పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతిని విజయనగరం జిల్లాకు హుటాహుటిన పంపించామనీ, అక్కడే ఉండి పరిస్థితిని ఆమె పర్యవేక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ను విజయనగరం జిల్లాకు ఆదివారం నాడు పంపించామన్నారు. స్థానిక వైద్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, డయేరియా వ్యాప్తికి గల కారణాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. తాగునీటి నమూనాలను ప్రయోగశాలకు పంపించగా, కలుషితమైనట్లు తేలిందని ఆయన తెలిపారు. ఆ ప్రాంతంలో ప్రజలు బహిరంగ మల విసర్జన చేయడం వల్ల భూగర్భ జలం కలుషితమయ్యిందని, నీటిని సరఫరా చేసే పైపులు డ్రైనేజీ వ్యవస్థలో ఉండడం వల్ల లీకేజీ వలన కూడా తాగునీరు కలుషితమయ్యిందని స్థానిక అధికారులు వివరించారు.డీహైడ్రేషన్ బాగా ఉన్న డయేరియా కేసుల్ని చీపురుపల్లి సిహెచ్ సికి, విజయనగరం జిజిహెచ్, వైజాగ్ కేజిహెచ్ లకు తరలించారని, ఇంటింటికీ సర్వే చేసి అనుమానిత కేసుల్ని ఉచిత వైద్య శిబిరాలకు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. పబ్లిక్ హెల్త్ స్పెషలిస్టు, ఎపిడిమాలజిస్ట్, మైక్రోబయాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ నిపుణులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి ఆప్రాంతంలో సమగ్ర సర్వే చేసి నివేదికను పంపించాలని కృష్ణబాబు ఆదేశించారు. నీరు కలుషితం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఖాధికారులకు సూచించారు. ప్రజలకు ట్యాంకర్ల ద్వారా సురక్షితమైన నీరు అందజేయబడుతున్నట్లు వివరించారు. ఈనెల 13న ఒక కేసుతో డయేరియా కేసులు మొదలు కాగా, 14న 55 కేసులు, 15న 65 కేసులు నమోదయ్యాయి. 16న 40 కేసులు, 17న 32 కేసులు, 18న 8 కేసులు నమోదుతో కేసులు తగ్గుముఖం పట్టాయి. శనివారం నాడు ఒక్కకేసే నమోదయ్యింది. 53 మంది ప్రస్తుతం చికిత్స పొందుతుండగా, వీరిలో గుర్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో 17 మంది, వైజాగ్ కెజిహెచ్, జిజిహెచ్ విజయనగరం, ఘోషా ఆసుపత్రి, సిహెచ్‌సి చీపురుపల్లి లలో 36 మందిచికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు గుర్లలో డయేరియా వ్యాధి వల్ల చనిపోయిన వారి సంఖ్య గురించి వివిధ రకాల వార్తలొస్తున్నాయని, కానీ వాస్తవంగా గుర్ల మండలంలో డయేరియా వలన ఒక్కరు మాత్రమే చనిపోయారని, ఏడుగురు పలు ఇతర వ్యాధులతో మరణించారని స్థానికంగా పరిస్థితుల్ని పర్యవేక్షిస్తున్న పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబుకు నివేదిక పంపారు.

హైదరాబాద్

# నాథ్ సంగీత్ బిజీ 2. పత్తి ప్రదర్శన క్షేత్రం





**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి))** చంద్రుగొండ మండలంలో నార్త్ సంగీత్ పత్తి ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేశారు గనుక పడు గ్రామ నివాసి పుచ్చకాయల వెంకన్న పత్తి చేనులో నాథ్ బయోజిన్స్ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నాత్ సంకిత్ బిజీ 2. పత్తి కొత్త రకాన్ని 200 మంది రైతులకు అవగాహన ఏర్పాటు చేసిన టీమ్ మేనేజర్ ఉషయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాత్ సంకిత్ అధిక దిగుబడిని ఇచ్చే హైబ్రిడ్ రకం అని ఈ రకం సంకిత్ రసం పీల్చే పురుగులను మరియు గులాబీ రంగు పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుందని పత్తి తీయుట సులభంగా ఉంటుందని అన్నారు ఈ రకం పంట వేసిన రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్, ఎఫ్,ఏ,కుమార్ శైదే శ్వరరావు అశోక్ డిస్ట్రిబ్యూటర్ సాయి లక్ష్మీ ఏజెన్సీ బైరు, వేణుగోపాలరావు డీలర్స్ కాంతారావు నరేష్ నాగేశ్వరరావు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 317 పై సబ్ కమిటీ నివేదిక ముఖ్యమంత్రి అందచేత



**హైదరాబాద్, అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)**317 జీవో పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన సభ్యులు, మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో పాటు నిష్ణాతులైన మేధావులతో సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగుల, ఉపాధ్యాయుల అభిప్రాయాలను క్యాబినెట్ సబ్ కమిటీ వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్సైట్ ద్వారా అప్లికేషన్స్ ను స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించి తుది నివేదిక పత్రాలను సీల్డ్ కవర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి అందజేశారు.

# త్వరలో హైదరాబాద్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ సేవలు - కిషన్ రెడ్డి

**హైదరాబాద్ అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)**: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అత్యాధునిక సదుపాయాలతో తీర్చి దిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ పనులను 2025 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఆధునిక సౌకర్యాలతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను ప్రధాని నరేంద్రమోదీ ప్రజలకు అంకితం చేస్తారని కేంద్రమంత్రి తెలిపారు. రూ.430 కోట్లతో కొనసాగుతున్న చర్లపల్లి టెర్మినల్ నిర్మాణ పనులను కిషన్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అమృత్ పథకంలో భాగంగా స్థానికంగా ఉన్న అన్ని రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రూ.430 కోట్లతో చర్లపల్లి, రూ.715 కోట్లతో సికింద్రాబాద్, రూ.429 కోట్లతో నాంపల్లి రైల్వేస్టేషన్‌లలో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్ మానిఫ్యాక్చరింగ్ యూనిట్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించినట్లు తెలిపారు. దానికి సంబంధించిన నిర్మాణ పనులు త్వరలో చేపడతామన్నారు.

# ఘనంగా ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి,అక్టోబర్20 (వార్తప్రభ):**ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ జన్మదిన వేడుకలు సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఆదివారం ఘనంగా జరిగాయి.



జెరిపేటి జైపాల్ జన్మదిన సందర్భంగా బంజారాహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆ భగవంతుని దీవెనలతో ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజల మెప్పు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జరిపేటి రాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అమరావతి అప్పు డాలర్లలో చెల్లించాలంట!

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అమరావతి ప్రాముఖ్యతను.. ఆ ప్రాజెక్టును ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది చంద్రబాబు ఇప్పటికే వివరించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఏపీలో ఏ అంటే అమరావతి అని ఆయన నొక్కి చెప్పారు. ఈ సమయంలో ప్రపంచ బ్యాంక్ నుంచి కేంద్రం రూ.15,000 కోట్లు అప్పు ఇప్పిస్తున్న సంగతి తెలిసిందే. అమరావతి ఫేజ్-1 డెవలప్మెంట్ కోసం 1600 మిలియన్ డాలర్లు (రూ. 13,600 కోట్లు) నిధులను ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ తో కలిసి ప్రపంచ బ్యాంకు సూత్రప్రాయంగా కట్టుబడి ఉంది అని తెలుస్తోంది. ఆ మొత్తాన్ని వచ్చే ఏడాది జనవరి నుంచి విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ మొదటి దశలో వ్యయం రూ.15,000 కోట్లు కాగా.. మిగిలిన రూ.1,400 కోట్లను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందని అంటున్నారు.ప్రపంచ బ్యాంకులో భాగమైన ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీ-కనస్ట్రక్షన్ అండ్ డెవలప్మెంట్ (ఐ.బీ.ఆర్.డీ) రుణాలు, గ్యారింటీలను అందజేస్తుంది. ఈ ప్రాజెక్ట్ కోసం ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ (ఏడీబీ) 800 మిలియన్ డాలర్లు (రూ.6,800) కోట్లు సమకూరుస్తుంది! అమరావతి కేపిటల్ సిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం పేరుతో వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ ఈ రుణాలు ఇస్తున్నాయి.వీటికి సంబంధించిన వివరాలను ప్రపంచ బ్యాంక్ తన వెబ్ సైట్ లో పొందుపరించింది! ఇదే సమయంలో.. ప్రోగ్రామ్ ఫర్ రిజల్ట్స్ ఫైనాన్సింగ్ (పీ ఫర్ ఆర్) విధానంలో రుణం సమకూరుస్తున్నట్లు ప్రపంచ బ్యాంక్ తెలిపింది. అయితే... ఈ అప్పును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాల్సి ఉంటుందని.. కేంద్రం 9.33% మాత్రమే భరిస్తుందని తెలుస్తోంది! ఇదే సమయంలో... అప్పును డాలర్ల రూపంలో చెల్లించాలని అంటున్నారు.అవును... అమరావతికి ప్రతిపదించిన రూ.15,000 కోట్ల అప్పులో ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ రూ.13,600 కోట్లు ఇవ్వనుండగా.. మిగిలిన రూ.1,400 కోట్లను కేంద్రం ఇవ్వనుందని అంటున్నారు. ఈ అప్పు కాలపరిమితి 50 ఏళ్లు ఉండొచ్చని చెబుతున్నారు. అయితే... డాలర్ విలువకు అనుగుణంగా భారం పెరగనుందని అంటున్నారు!అందువల్లే అంతర్జాతీయ సంస్థల కంటే దేశీయ సంస్థల నుంచి తీసుకునే అప్పులే ఉత్తమనని నిపుణులు చెబుతున్నారు. మరోపక్క మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం ఎంత వేగంగా పూర్తి చేయగలదో.. రెండో దశకు కూడా వరల్డ్ బ్యాంక్ ముందుకు రావొచ్చని, ఫేజ్-2 నిధులు ఈ వేగంపై ఆధారపడి ఉంటాయని అంటున్నారు!

## హనుమాన్ జంక్షన్ ఎస్.ఐ, గా బాధ్యతలు స్వీకరించిన వెలుగుల సురేష్




**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 20 (వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా వెలుగుల సురేష్ ఆదివారం ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2012 బ్యాచ్ కు చెందిన సురేష్ కాకినాడ పోర్ట్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై హనుమాన్ జంక్షన్ వచ్చారు. గతంలో పెద్దాపురం తదితర చోట్ల పని చేశారు. సురేష్ సోదరుడు కూడా కృష్ణా జిల్లా లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనచేస్తున్నారు. ఇప్పటి వరకు 18 నెలల పాటు ఇక్కడ పనిచేసిన ఏ డి ఎల్ జనార్ధన్ గన్నవరం పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.

## దావోజీపాలెంలో ఏడు వందల మందికి ఉచిత నేత్ర వైద్య సేవలు





**పెడన అక్టోబర్ 20, (వార్తా ప్రభ (ప్రతినిధి)** పెడన మండలం దావోజిపాలెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో . 700 మందికి వైద్యులు సేవలు అందించారు.శ్రీ విజయ అమలేశ్వరి దేవి దేవస్థానం ఆధ్వర్యంలో విజయవాడ పడమటకు చెందిన అశ్విని ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం తో పాటు అవసరమైన 100 మందికి ఆపరేషన్లు చేయనున్నారు. 350 మందికి కళ్ళజోళ్ళుకూడా అందించనున్నారు. విజయవాడ చైతన్య కంటి ఆసుపత్రి కి చెందిన ప్రముఖ వైద్యులు అంకెం శ్రీనివాస్ గీతా శ్రీనివాస్ చైతన్య అరవింద్ నిఖిల మీనాక్షి ఈ శిబిరంలో ఉచిత వైద్య సేవలు అందించారు. అలాగే 650 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అశ్విని ఫౌండేషన్ సభ్యులు పి రాజశేఖర్ పడాల రమేష్ సలీం బాబు సహకారంతో ఈ సేవలను అందించారు. అలాగే నూజివీడు త్రిబుల్ ఐటీ విద్యార్థులు హెల్పింగ్ హాండ్స్ సంస్థ వారు కూడా తమ వంతు సహకారం అందించారు. శ్రీ విజయ అమలేశ్వరి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు అంకెం శ్రీనివాసరావు శిబిరాన్ని పర్యవేక్షించారు.



ఉమ్మడి గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాఖశేఖర్ పేరు ప్రకటించిన టీడీపీ **వార్తా ప్రభ, కాకినాడ**

# ఈ నెల 25లోగా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి

### - ఉమ్మడి కృష్ణా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి అబ్దుల్ రబ్బానీ

**విజయవాడ, అక్టోబర్ 20, (వార్తా ప్రభ (ప్రతినిధి)**ఉర్దూ భాష అభివృద్ధి, సాహిత్యంతో పాటు వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారికి ప్రదానం చేసే పురస్కారాలకు ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి కృష్ణా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి అబ్దుల్ రబ్బానీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయ స్థాయి పురస్కారం, డాక్టర్ అబ్దుల్ హఖ్ ప్రాంతీయ స్థాయి పురస్కారంతో పాటు ఉర్దూ సాహితీవేత్తలు, స్కాలర్లు, కవులు, పాత్రికేయులు, విమర్శ, పరిశోధన, గద్య బోధన తదితరాల్లో సేవలందించిన ఆరుగురికి జీవితకాల సాఫల్య పురస్కారాలు అందించడం జరుగుతుందన్నారు. ఉర్దూ భాషాభివృద్ధికి కృషిచేసిన వారికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, ఉర్దూతో అత్యున్నత శ్రేణిలో రాణించిన విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి పురస్కారాలను కూడా అందించడం జరుగుతుందన్నారు. స్వతంత్ర భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి నవంబర్ 11న (మైనారిటీల సంక్షేమ దినోత్సవం) అవార్డుల ప్రదానం ఉంటుందన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయస్థాయి పురస్కారం కింద రూ. 1,25,000తో పాటు సర్టిఫికెట్, మెమెంటోను డా. అబ్దుల్ హఖ్ ప్రాంతీయ పురస్కారం కింద రూ. లక్ష, సర్టిఫికెట్, మెమెంటోను ప్రదానం చేస్తారని తెలిపారు. ఉర్దూ అకాడమీ జారీచేసిన దరఖాస్తు ఫారం పూరించి ఉపాధ్యాయులు డీఈవో/డిప్యూటీ డీఈవో ద్వారా, ఇంటర్, డిగ్రీ కళాశాలల ఉపాధ్యాయులు ప్రిన్సిపల్, డీఈవీవో/ఆర్ఐవో ద్వారా, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు ప్రిన్సిపల్/రిజిస్ట్రార్ ద్వారా ప్రమాణ ప్రతులను జతచేసి పంపాలని వివరించారు. దరఖాస్తులను డా. మొహమ్మద్ మస్తాన్, డైరెక్టర్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ, డోర్ నెం. 76-1-6ఏ/ 1 , 2, మాలవిక విల్లా, హెచ్‌బీ కాలనీ, భవానీపురం, విజయవాడ, 520012 చిరునామాకు స్వయంగా లేదా పోస్ట్/కొరియర్ ద్వారా పంపించాలని సూచించారు.

# మండలంలో రహదారుల అభివృద్ధికి రూ.5.16కోట్లు మంజూరు

### -ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ - వివిధ గ్రామాల లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే













**జి.కొండూరు:అక్టోబర్ 20, (వార్తా ప్రభ (ప్రతినిధి)**మండలంలోని వివిధ గ్రామాలలో 41 రహదారుల నిర్మాణ పనులకు గాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మొత్తం రూ.5.16కోట్లు మంజూరు అయినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా జి కొండూరు మండలంలోని వెలగలేరు,చెవుటూరు, జి.కొండూరు, పినపాక,కట్టుబడిపాలెం గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ స్థానిక ప్రజా ప్రతి నిధులు, అధికారులు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహ నరావు(గాంధీ), ఎన్డీఏ కూటమి నాయ కులతో కలసి ఆదివారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ జి.కొండూరు గ్రామంలో 5 సిసి రోడ్లు నిర్మాణానికి రూ.53 లక్షలు, వెల్లటూరులో 4 సిసి రోడ్లు నిర్మాణానికి రూ.50 లక్షలు,కవులూరులో 3 సిసి రోడ్ల కి రూ.44.5 లక్షలు,వెలగలేరులో 2 సిసి రోడ్ల కు రూ.40 లక్షలు,కోడూరులో 3 రహదారులకి రూ.29.5 లక్షలు, చెవుటూరు లో 2 సిసి రోడ్ల నిర్మాణానికి రూ.27.1 లక్షలు,ఆత్కూరులో 2 సిసి రోడ్ల నిర్మాణానికి రూ.26.5లక్షలు, గంగినేనిపాలెంలో 472 మీటర్ల మేర ఒక సిసి రోడ్డు నిర్మాణానికి రూ.23 లక్షలు, కట్టుబడిపాలెంలో 2 రహదారుల నిర్మా ణానికి రూ.20.5 లక్షలు,గడ్డమణుగులో 425 మీటర్ల మేర 2 సిసి రోడ్లు నిర్మాణా నికి రూ.20 లక్షలు,చెరువు మాధవరం లో 2 సిసి రోడ్లు నిర్మాణానికి రూ.20 లక్షలు,కుంటముక్కలలో 400 మీటర్ల మేర ఒక సిసి రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలు,కందులపాడులో 2 సిసి రోడ్లు నిర్మాణానికి రూ.19 లక్షలు,గుర్రాజుపా లెంలో 250 మీటర్ల మేర ఒక సిసి రోడ్డు నిర్మాణానికి రూ.18.75 లక్షలు, పినపాకలో 2 సిసి రహదారుల నిర్మాణా నికి రూ.18.3 లక్షలు,వెంకటాపురంలో ఒక సిసి రహదారి నిర్మాణానికి రూ.18 లక్షలు,తెల్లదేవరపాడులో 315 మీటర్ల మేర ఒక సిసి రహదారి నిర్మాణానికి రూ.15.75 లక్షలు,హావేలి ముత్యాలం పాడులో 350 మీటర్ల మేర ఒక సిసి రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు, దుగ్గిరాలపాడులో 240 మీటర్ల మేర ఒక సిసి రోడ్డు నిర్మాణానికి రూ.12 లక్షలు, చిననందిగామలో 205 మీటర్లలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ.10.3 లక్షలు, మునగపాడులో ఒక రహదారి నిర్మాణా నికి రూ.9.5 లక్షలు,సున్నంపాడులో 140 మీటర్ల పొడవునా సిసి రోడ్డు నిర్మాణానికి రూ.6 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వసంత వెల్లడించారు. పనులు తర్తీకతను పూర్తి చేస్తే కొత్త పనులకు నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంద ని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, ఎపిడివో నాయక్, పంచాయితీ రాజ్ డిఈ బి.సుధ,గ్రామ సర్పంచ్ మండల అరుణ,గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు, పంచాయితీ రాజ్ ఏఈ సాంబశివరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ నవీన్ కుమార్, గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,మండల టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవి కుమార్,లంక రామకృష్ణ వరప్రసాద్,జి.కొండూరు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పజ్జూరు వెంకటేశ్వరరావు(బుల్లి),అంకెం సురేష్, అంకెం ఇందిరా ప్రియదర్శిని,వుయ్యూ రు నరసింహారావు,పజ్జూరు రామకృష్ణ (లాయర్),పజ్జూరు విజయ్,గరిమెళ్ళ గోపాలరావు,వెలగలేరు,చెవుటూరు, పినపాక గ్రామ ప్రజా ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# న్యూరో స్టార్ హాస్పిటల్లో నవంబరు 2న ఉచిత వైద్య శిబిరం

### -హాస్పిటల్ అధినేత డా.ఎం.అశోక్ కుమార్ - గోడ పత్రిక ఆవిష్కరణ



**కాకినాడ అక్టోబర్ 20, (వార్తా ప్రభ (ప్రతినిధి)**కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ లో గల న్యూరో స్టార్ హాస్పటల్ 4వ వార్షికోత్సవం సందర్భంగా నవంబరు 2న ఉచిత వైద్య శిబిరం,శ్రీయువసేన సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు న్యూరో స్టార్ హాస్పిటల్ అధినేత,న్యూరో సర్జన్ డా.ఎం.అశోక్ కుమార్ తెలిపారు.దీనికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ .అశోక కుమార్ మాట్లాడుతూ దీపావళి పురస్కరించుకొని ఒక యూనిట్ రక్తాన్ని దానంగా ఇచ్చి మరొకరి ప్రాణాన్ని కాపాడాలని అదే రోజు తమ హాస్పటల్ నందు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతుల సతీష్,శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు సతీష్,మేనేజర్ సుధీర్ పాల్గొన్నారు..

## మాదినేని చిన్న కొండయ్యకు ఘన నివాళులర్పించిన మంత్రి సారథి



**నూజివీడు, అక్టోబర్ 20, (వార్తా ప్రభ (ప్రతినిధి)**:స్థానిక 7వ వార్డు న్యూ ఎంప్లాయిస్ కాలనీ కి చెందిన పెంకు ఉత్పత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు మాదినేని చిన్న కొండయ్య దశదినకర్మ (రోజు) కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణం మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థ సారథి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

## మన కుటుంబాలలోని డిగ్రీ చదివిన వారిని గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేయించండి

### కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ఆలపాటి రాజేంద్రప్రసాద్ని గెలిపించండి-నాగేశ్వరరెడ్డి



**రెడ్డిగూడెం అక్టోబర్ 20, (వార్తా ప్రభ (ప్రతినిధి)**:రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలో గ్రామ కమిటీ సమావేశంలో నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గ్రామంలో మన కుటుంబాలలోని డిగ్రీ చదివిన వారిని గ్రాడ్యుయేట్ ఓటర్లు గా నమోదు చేయించాలని,తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి బలపరిచిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కుదప గ్రామ తెలుగుదేశం పార్టీ సమావేశంలో నాగేశ్వర రెడ్డి కోరారు.ఈ సమావేశంలో కూటమి ముఖ్య నాయకులు, వేణుగోపాలరెడ్డి, కిరణ్ రెడ్డి, సత్యంబాబు, ఏడుకొండలు , తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో ఎనిమిదవ వింత

**విస్సన్నపేట అక్టోబర్ 20, (వార్తా ప్రభ (ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో ప్రపంచంలోని ఎనిమిదవ వింత అని చెప్పటంతో అందరూ విసుగుతో విస్తూపోతున్న వైనమిది. వివరాలు లోకి వెళితే ఫైర్ స్టేషన్ ఎదురుగల దొడ్డవారి కాంప్లెక్స్ లో ఫస్ట్ ఫ్లోర్ నివాస గృహంలో వర్షం పడిన సమయంలో డ్రైనేజీలో వెళ్లవలసిన వీధులలో నీరు చేతులు కడిగే షింక్ లోకి ఎగసిరావటం అందరినీ షాక్ నకు గురిచేస్తుంది. సంబంధిత అధికారులు డ్రైనేజీ వ్యవస్థను పున్నర్ నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నిరుపేదల సేవలో కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 20(వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ మురికివాడల్లో నివసించే రోజువారి కూలీలకు కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో, పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ సహకారంతో, భోజనం ప్లేట్లు, బియ్యం కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. మురికి వాడాలలోని బాల బాలికలకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్ పరిసర ప్రాంతాల్లో నిరుపేదలకు వారానికి ఒకసారి భోజనం, బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువులు సమితి ద్వారా పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలియజేశారు.సమితి సహాయ కార్యదర్శి పొట్లూరి శ్రీ సత్య ఫణీంద్ర మాట్లాడుతూ సమితి ద్వారా నిరుపేదలకు కుల మతాలకు అతీతంగా, నిరుపేదలకు భోజనం, కూరగాయలు బియ్యం, నిత్యవసర వస్తువులు ఏర్పాటు చేస్తున్నామని, వృద్ధాశ్రమములలో వృద్ధులకు ఆహారం, పిండి వంటలు అందజేస్తున్నామని, నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, నిరుపేదలకు వైద్య సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలు సమితి ద్వారా నిర్వహిస్తున్నట్లు పొట్లూరి సత్య ఫణీంద్ర తెలియజేశారు.

## ఎమ్మెల్సీ జకియా ఖానం ఇప్పుడు వైఎస్సార్‌సీపీలో లేరు -శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్ససత్యన్నారాయణ

**తాడేపల్లి,అక్టోబర్ 20, (వార్తా ప్రభ (ప్రతినిధి)**తిరుమలలో వీఐపీ దర్శన టికెట్లు బ్లాక్‌లో అమ్ముకున్నట్లు ఫిర్యాదు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ జకియా ఖానంతో వైయస్సార్‌సీపీకి ఎలాంటి సంబంధం లేదని శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యన్నారాయణ వెల్లడించారు. ఈ విషయాన్ని అనవసరంగా వైయస్సార్‌సీపీకి అంటగట్టేందుకు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్సీ జకియా ఖానం ఇప్పుడు వైయస్సార్‌సీపీలో లేరని, సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆమె తెలుగుదేశం పార్టీలోకి వెళ్ళిందన్నారు, అంతేకాక పలు సందర్భాలలో మంత్రి లోకేష్‌తో భేటీ అయిన విషయాన్ని బొత్స గుర్తుచేశారు.

## రానున్న కాలంలో హామీలన్నీ నెరవేర్చటమే మా ధ్యేయం

### -ఎమ్మెల్యే కాగిత

**కృత్తివెన్ను.అక్టోబర్ 20, (వార్తా ప్రభ (ప్రతినిధి)**ఈ రోజు బంటుమిల్లి మండలం కొర్లపాడు, అర్తమూరు గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని సిమెంట్ రోడ్ల శంకుస్థాపనకు పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నాంది పలికారు గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ సభల్లో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... ఐదేళ్ల పాటు రాక్షస పాలన చూసిన ప్రజలు నేడు కూటమి ప్రభుత్వ ప్రజాపాలన చూస్తున్నారన్నారు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కష్టపడతానని పేర్కొన్నారు.రాబోవు ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని ముఖ్యంగా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెడతానని పేర్కొన్నారురాష్ట్రంలో కుప్ప కూలిన వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం పనిచేస్తున్నారని కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చేగు ప్రశాంత్ గుప్త జన్మదిన వేడుకలు



**చంద్రగిరి :అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)** చేగు గ్రూప్స్, రాయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థల అధినేత, వైసిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు చేగు ప్రశాంత్ గుప్తా జన్మదిన వేడుకలు చేగు టీం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం చేగు ప్రశాంత్ గుప్త తిరునామలైలోని ఆలయ పరిసరాల్లోని నాలుగు ప్రదేశాలలో భక్తులకు అన్నదానం, మదనపల్లిలో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, భద్రాచలం ఏజెన్సీలో టీం చేగు సభ్యుడు ఉడిపి రాజు ఆధ్వర్యంలో గిరి పుత్రులకు





దుప్పట్లు ,అన్నదానం చేశారు. అదేవిధంగా స్థానిక చంద్రగిరి నాగయ్య గారి పల్లి వద్ద అరుణోదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు టీం చేగు సభ్యులు జిల్లా జనార్ధన్ రెడ్డి అన్నదానం, బెంగళూరులోని అడిసొండటిలో గల సింఫోని ఆశ్రమంలో ప్రత్యేక ప్రతిభావంతులు, వృద్ధులకు స్థానిక సింగరేణి అగ్రహారం సర్పంచ్ ఎస్.కె గౌరీష్ ఆధ్వర్యంలో అన్నదానం జరిపించారు. తన పుట్టినరోజున సుమారు 3000 మందికి పైగా వివిధ ప్రాంతాలలోని అభాగ్యులకు అన్నదానాలు ,సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చిందని చేగు ప్రశాంత్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు, స్నేహితులకు, టీం చేగు సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి ,ఆదినారాయణ రెడ్డి ,గురుమూర్తి రెడ్డి, వినోద్ రెడ్డి ,గుణ సాయి ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేడుకగా వార్షిక ఉత్సవాలు

## – గోపూజ, మంత్రోచ్ఛారణలతో మారుమ్రోగిన ఆలయ పరిసరాలు

**శ్రీసిటీ అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)**: శ్రీసిటీలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ వార్షిక ఉత్సవాలు శనివారం అత్యంత వేడుకగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి. పరిశ్రమల ఉద్యోగులతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సాహంగా ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం వేదపండితుల సంకల్పం, కలశపూజ, పుణ్యాహవచనం, వేదపారాయణం కార్యక్రమాలతో వార్షిక ఉత్సవాలు మొదలయ్యాయి. శనివారం తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతంతో ప్రారంభించి గణపతి హోమం, నవగ్రహ హోమం, మహా సుదర్శన హోమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హోమం మరియు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదమంత్రోచ్చరణల మధ్య చేపట్టిన గోపూజ మహోత్సవం పరిసరాల్లో పవిత్ర ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ వార్షిక ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. చుట్టుపక్కల గ్రామస్తులు ఆలయాన్ని సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.స్వామివారి దర్శనం, వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం రావడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులందరికీ తీర్థ, అన్నప్రసాదాలు అందచేశారు. మధుసూదనరెడ్డి, పిబిఎస్ శాస్త్రి, పల్లేటి బాలాజీ కార్యక్రమాలను పర్యవేక్షించారు

# గ్రామ కార్యదర్శిని అభినందించిన టిడిపి నేత జివిఆర్





**విస్సన్నపేట అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి )**స్థానిక మండలంలోని పుట్రాల మారెమ్మ గుడి దగ్గర ఉన్న వాటర్ ట్యాంక్ మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నందుకు టిడిపి సీనియర్ నాయకులు జి వెంకటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శిని అభినందించారు.

# కనిగిరి నియోజకవర్గంలో నేటి నుంచి ప్రజా దర్బార్ కార్యక్రమం

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి అక్టోబర్ 20 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాల్లో సోమవారం నుండి బుధవారం వరకు ప్రజా దర్బార్ కార్యక్రమం జరుగుతుందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం కనిగిరి, హెచ్ఎం పాడు మండలాల్లో, మంగళవారం పామూరు ,పిసి పల్లి మండలాల్లో బుధవారం వెలిగండ్ల, సిఎస్ పురం మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని, ప్రజాదర్బార్ లో గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులు పాల్గొంటారని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, భూ సమస్యలు పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించడం జరుగుతుందని శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో డ్రోన్ విప్లవం

■ డ్రోన్ల ద్వారా రాష్ట్రంలో విస్తృత సేవలకు శ్రీకారం ■ డ్రోన్స్ స్టార్టప్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ■ రాబోయే రోజుల్లో ప్రపంచంలోని మూడవ అతిపెద్ద డ్రోన్ మార్కెట్‌గా భారత్ ■ అమరావతి డ్రోన్ సమ్మిట్-2024 కు జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు







**విజయవాడ, అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)** దేశాల అభివృద్ధి మరియు ఆర్థికాభివృద్ధికి కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఎంతో తోడ్పడుతుంది.. అందులో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో విరివిగా వాడుతున్న సాధనం డ్రోన్లు.. డ్రోన్లు పరిశ్రమలను విప్లవాత్మకంగా మారుస్తున్నాయి, మనం పని చేసే విధానాన్ని మారుస్తున్నాయి.. ఇప్పుడు ఏదైనా వస్తువు, ఆహారం కావాలంటే కేవలం ఒక క్లిక్ దూరంలోనే ఇంటికే వచ్చే కాలంలో ఉన్నాం. భవిష్యత్తులో ఇంటి కిందికి వెళ్లి వస్తువులు తెచ్చుకోవాల్సిన పని ఉండదు.. అవే మన దగ్గరికి రియల్ టైమ్ లో వచ్చే సమయం వచ్చింది.. ఇప్పటికే కొన్ని బహుళ జాతి సంస్థలు వస్తువుల డోర్ డెలివరీ కి డ్రోన్‌లను అభివృద్ధి చేస్తున్నాయి, తమ గిడ్డంగి నుండి వస్తువులను కస్టమర్ ఇంటి వద్దకు పంపిణీ చేసే విధంగా డ్రోన్లను అభివృద్ధి చేస్తున్నాయి. డ్రోన్ల ద్వారా మన దైనందిన జీవితంలో అన్ని సేవలు, ఎంతో సులభతరంగా అందే విధంగా సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే ప్రభుత్వాలు సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్లను వాడుతున్నారు. విజయవాడ వరదల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విరివిగా డ్రోన్లను వాడి ఆహారం, మందులు, పాలు, వాటర్ బాటిల్స్ తదితరమైన వస్తువులను ప్రజల ఇంటి వద్దనే అందించారు. డ్రోన్లు వ్యవసాయం, విపత్తు నిర్వహణ మరియు విభిన్న రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నాయి. డ్రోన్‌లు వ్యవసాయం నుండి విపత్తు నిర్వహణ వరకు అన్ని రంగాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాయి. ఊహించలేని వేగంతో పనిని పూర్తి చేస్తూ, మన జీవితాలను సులభతరం చేస్తున్నాయి... సాంకేతికతను అందిపుచ్చుకోలేకపోతే వ్యక్తులైనా, దేశాలైనా వెనుకబడిపోతాయనడంలో సందేహం లేదు... ఆ విధంగా అందిపుచ్చుకున్న వ్యవస్థలు ముందుకెళుతూ అభివృద్ధిని దిశా నిర్దేశం చేస్తున్నాయి. నేడు ఆ విధంగా చేస్తున్న వాటిలో డ్రోన్లు నేడు ముఖ్యపాత్ర వహిస్తున్నాయి.. అందుకే ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో విరివిగా వాడుతున్నారు... భారతదేశంలో డ్రోన్‌లకు కేంద్రంగా అమరావతి అవతరిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్రోన్‌ల అభివృద్ధికి అన్ని విధాలా ప్రోత్సహించేందుకు ఎంతో ప్రాధాన్యత ఉన్న దృష్ట్యా ప్రభుత్వం ఈ నెల 22,23 తేదీల్లో అమరావతిలో జాతీయ స్థాయి వేదికగా అమరావతి డ్రోన్ సమ్మిట్–2024 ను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది.. 22 సాయంత్రం విజయవాడ పున్నమీ ఘాట్ బబ్బూరు గ్రౌండ్లో 5,000 డ్రోన్లతో పెద్ద షో ను నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన వందలాది మంది నిపుణులు రానున్నారు. వివిధ విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది వరకు హాజరవుతున్నారు. ప్రభుత్వం కొత్త సాంకేతికతను ప్రోత్సహించి, రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసేలా అడుగులు వేస్తోంది.. ఈ సమ్మిట్‌తో డ్రోన్‌ల ఉపయోగాలు, వాటితో సాధ్యమయ్యే అద్భుతాలు ప్రజలకు తెలియజేయడంతో పాటు, రాష్ట్రంలో డ్రోన్‌ల అభివృద్ధికి మరింత బలాన్ని చేకూర్చేలా ఏర్పాటు చేస్తోంది. డ్రోన్‌ల రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టడం ద్వారా లక్షలాది కొత్త ఉద్యోగాలు సృష్టించవచ్చు. దీని వల్ల రాష్ట్ర ఆర్థిక వృద్ధికి మరింత బాటలు వేసేందుకు సుగమం అవుతుంది. డ్రోన్ సమ్మిట్‌లు, పోటీలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువత ఈ రంగంవైపు ఆకర్షితులు అయ్యే అవకాశాలు ఉన్నాయి, అందుకే వారికి ప్రోత్సాహకంగా ఈ కార్యక్రమాలు చేపట్టింది.. ఆంధ్రప్రదేశ్‌లోని విశాలమైన భూభాగం డ్రోన్‌లను విస్తృతంగా ఉపయోగించడానికి అనువైనది. డ్రోన్‌లు భవిష్యత్తును ఆక్రమించే సాంకేతికత మన యువత అందుకుంటే ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి సాధిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషితో ఆంధ్రప్రదేశ్ డ్రోన్‌ల హబ్‌గా మారడం ఖాయం. ఈ సాంకేతికతను సమర్థవంతంగా యువత ఉపయోగించుకోవడం ద్వారా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం ఖాయం.గ్లోబల్ డ్రోన్ మార్కెట్ 2027 నాటికి దాదాపు 51.4 బిలియన్ల యూఎస్ డాలర్లకు చేరుకుంటుందని ఒక అంచనా.. ఈ రంగంలో డ్రోన్లు గణనీయమైన వృద్ధి సామర్థ్యాన్ని నమోదు చేస్తున్నాయి. ఈ విస్తరణ మార్కెట్ పరిణామాన్ని నొక్కిచెప్పడమే కాకుండా, డ్రోన్ లు భవిష్యత్తును శాసించే బలీయమైన శక్తిగా తయారవుతాయని నిరభ్యంతరంగా చెప్పొచ్చు.. డ్రోన్ టెక్నాలజీ వివిధ రంగాల్లో ముఖ్యమైన పర్యావరణ ప్రయోజనాలను కాపాడుతుంది. వ్యవసాయంలో డ్రోన్‌లు ఖచ్చితత్వాన్ని సాధిస్తాయి, పురుగుమందులు మరియు ఎరువుల వాడకాన్ని తగ్గించి, పంట దిగుబడి పెంచి, కాలుష్యాన్ని తగ్గించగలవు. పర్యావరణ వ్యవస్థలకు అంతరాయం కలగకుండా డ్రోన్లు వన్యప్రాణుల పర్యవేక్షణకు సహాయపడతాయి. అదనంగా, విపత్తు ప్రతిస్పందనలో, డ్రోన్‌లు ప్రభావిత ప్రాంతాలను వేగంగా మరియు సమర్థవంతంగా సర్వే చేయడం, లక్ష్య సహాయక చర్యలకు సాయం చేయడం మరియు కార్మికుల భద్రతను మెరుగుపరుస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, రష్యా, చైనా తదితర దేశాలు ఎక్కువగా యుద్ధ భూమిలో, సరిహద్దు వివాదాల నడుమ, తదితర సున్నితమైన ప్రాంతాల్లో డ్రోన్లను ఎక్కువగా వాడుతున్నాయి. మన దేశంలో దశాబ్ద కాలం వరకు వీటిపై అంత దృష్టి లేదు. అయితే దేశంలో ఎప్పుడూ ప్రకృతి విపత్తుల్లో పెద్ద ఎత్తున మానవ అవసరాలకు వాడిన సందర్భాలు కూడా లేవు. రాష్ట్ర ప్రభుత్వం డ్రోన్ల వంటి ఆధునిక సాంకేతికతను విజయవాడ వరదల్లో వాడి బాధితులకు అండగా ఉండి ఆపన్న హస్తం అందించేందుకు.. వివిధ రకాలుగా సాయం అందించడంతో అందరి చూపు ఒక్కసారిగా ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లింది. దీనికి కారణం ఎంతో ముందు చూపు, దూరదృష్టి, విజనరీ ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటమే కారణం.. అంతేకాకుండా కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఎవరైనా ముఖ్యమంత్రి తరువాతే అని చెప్పొచ్చు.. గతంలో కంటే డ్రోన్లను ప్రకృతి విపత్తుల్లో ఉపయోగించిన తీరు విమర్శకుల నుంచి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రశంసలు వచ్చాయి. దేశంలో డ్రోన్ విధానం గురించి చర్చలు 2014 లో ప్రారంభమయ్యాయి. మొట్టమొదటి నిబంధనలు డ్రోన్‌లను ఉపయోగించడానికి ప్రభుత్వ సంస్థలకు మాత్రమే అనుమతించి, ప్రైవేట్ వినియోగంపై నిషేధాన్ని విధించారు. అనేక విమర్శలు, పునర్విమర్శల ఆధారంగా 2018 నుంచి దేశంలో కొత్త నిబంధనలు అమలు చేశారు. డ్రోన్ రూల్స్ 2021 ని భారత ప్రభుత్వం నోటిఫై చేసింది. అనుమతుల కోసం అవసరమైన ఫారమ్‌ల సంఖ్య 25 నుండి 6 కి తగ్గించింది. డ్రోన్‌ల కవరేజ్ 300 కిలోల నుండి 500 కిలోలకు పెంచారు.. డ్రోన్ టాక్సీలను కూడా కవర్ చేస్తుంది. అన్ని లైసెన్స్‌లు మరియు రిజిస్ట్రేషన్‌లు ఇప్పుడు డిజిటల్ స్కై ప్లాట్‌ఫారమ్ ద్వారా కాలపరిమితిలో చేయబడతాయి. ప్రస్తుతం భారతదేశంలో దాదాపు 150–200 డ్రోన్ స్టార్టప్‌లు ఉన్నాయి.. త్వరలోనే డ్రోన్ టాక్సీలను కూడా ప్రారంభించే దిశగా అడుగులు వేస్తున్నారు. సరళీకృత డ్రోన్ నిబంధనలతో, 2030 నాటికి భారతదేశాన్ని గ్లోబల్ డ్రోన్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది.. డ్రోన్ లను వ్యవసాయం, మిలటరీ, ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ, యుద్ధాలు, సరిహద్దు వివాదాలు, ప్రకృతి విపత్తులు, డెలివరీ సేవలు మరియు నేర నిరూపణ కార్యకలాపాలతో సహా అనేక రకాల అప్లికేషన్‌లు మరియు పరిశ్రమలలో ఉపయోగించబడుతున్నాయి. వ్యవసాయంలో, డ్రోన్‌లను పంట పర్యవేక్షణ కోసం ఉపయోగిస్తున్నారు. అయితే సైనిక డ్రోన్‌లను నిఘా కోసం ఉపయోగిస్తారు. దేశంలో డ్రోన్ పరిశ్రమ 2019 లో దాదాపు $19.3 బిలియన్ల నుంచి 2025 నాటికి దాదాపు $ 45.8 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా.. ఇంత అపూర్వమైన స్థాయిలో, భారతదేశం 2025 నాటికి ప్రపంచంలోని మూడవ అతిపెద్ద డ్రోన్ మార్కెట్‌గా అవతరిస్తుంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోని మిలిటరీ–గ్రేడ్ డ్రోన్‌ల యొక్క మూడవ అతిపెద్ద దిగుమతిదారుగా ఉంది.

# ఘనంగా ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 33వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**మంగళగిరి,అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి )**ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంస్థ అధినేత డీజీ డాక్టర్ త్రివిక్రమ వర్మ ఆధ్వర్యంలో ఐజి బి. వెంకటరామిరెడ్డి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆదివారం ఉదయం "ఏ.పి.ఎస్.పి.ఎఫ్.స్పోర్ట్స్ మీట్ 2034" ను ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలు అక్టోబర్ 20 నుండి 23వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు కొనసాగనున్నాయి. మొదటి మూడు రోజులు 202 మంది



సిబ్బందికి క్రీడలు మరియు ఆటలు అయినటువంటి క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, 100 మీటర్లు, 400 మీటర్లు, మరియు 5,000 మీటర్ల పరుగు పందాలు నిర్వహించబడి, చివరి రోజున ముగింపు కార్యక్రమలో విజేతలకు రాష్ట్ర హోం మంత్రి వంగలాపూడి అనిత, హోం ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్, మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధర్ ల చేతుల మీదగా బహుమతుల ప్రదాన కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా ఐజి బి. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ క్రీడలు సిబ్బందిలో స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా, వారి శారీరక మరియు మానసిక ధృడత్వాన్ని పెంపొందించడంలో ఎంతగానో సహాయపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ పోటీలు విజయాన్ని మాత్రమే కాకుండా, సమష్టిగా పనిచేయడం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి వంటి విలువలను పెంచే ప్రయత్నం అని ఆయన అన్నారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధినేత డాక్టర్ త్రివిక్రమ వర్మ సిబ్బందిలో శారీరక, మానసిక దృఢత్వం మరియూ క్రీడా స్ఫూర్తిని పెంచేదుకు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రోత్సహిస్తున్నట్లు తెలియజేసారు.అలాగే ఈ కార్యక్రమంకు విజయవాడ జోన్ కమాండెంట్ ఎం. శంకర్రావు, అసిస్టెంట్ కమాండెంట్లు అయినటువంటి కె. కృష్ణమూర్తి, బి. శ్రీనివాసరావు, పి.వి.ఎస్.ఎన్. మల్లికార్జునరావు, టి. కృష్ణమాచారి, కె. శ్రీనివాసులు మరియు టి. కామేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. అలాగే, ఇన్స్పెక్టర్లు మరియు సబ్ ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు.ప్రారంభ వేడుకలో భాగంగా ఈరోజు ఓపెనింగ్ సెరిమని మరియు మార్చిపాస్ట్ నిర్వహించబడింది. 100 మీటర్లు మరియు 400 మీటర్ల పరుగు పందెం నిర్వహించారు.

# జ్యోతుల నెహ్రూకు వెండి కిరీటం బహుకరించిన వాసిరెడ్డి ఏసుదాసు



**జగ్గంపేట :అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)** జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా కాపు ఉద్యమ నాయకుడు, తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి ఏసు దాసు వెండి కిరీటాన్ని బహూకరించారు.యేసుదాసు తన అనుచరులు,కార్యకర్తలతో జగ్గంపేటలో జ్యోతుల నెహ్రూను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కేక్ కట్ చేయించి వెండి కిరీటం,దుశ్శాలువాతో సత్కరించారు.ఆయన వెంట సీతయ్య దొర, కాకరాపల్లి చలపతిరావు,లవరాజు, సిద్ది నూకరాజు,యజ్జల బాబీ తదితరులు ఉన్నారు.

# ఇది రాజకీయాలు చేయాల్సిన సమయం కాదు-అభివృద్ధి చేయాల్సిన సమయం

■ గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 20(వార్తాప్రభ)**పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలంలోని తేలప్రోలు గ్రామంలో 40 లక్షల వ్యయం తో 600 మీటర్ల సీసీ రోడ్డు కు , బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో రూ.72 లక్షల వ్యయంతో మూడు సిసి రోడ్లకు , మడిచర్ల గ్రామంలో రూ.80 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లకు , బిలనపల్లి గ్రామంలో రూ.13 లక్షల వ్యయంతో 220 మీటర్ల సిసి రోడ్డుకు , కొత్తపల్లి గ్రామంలో రూ.26 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్ల కు , మల్లవల్లి గ్రామంలో రూ.34.5 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లకు , రామన్నగూడెం లో రూ.26 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లకు , రేమల్లె గ్రామంలో రూ.44 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లకు , ఎస్ఎన్ పురం లో రూ.4 లక్షల వ్యయంతో ఒక సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే యార్లగడ్డ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపనలు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల పాలన కు ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వ పాలన కు చాలా తేడా ఉందనీ అన్నారు . గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధి నీ గాలికి వదిలేసి సంక్షేమం పేరుతో బటన్లు నొక్కేందుకే పరిమితమైందని విమర్శించారు. గత పాలకుల అసమర్థ పాలన కారణం గా రాష్ట్రం అణగారిన ఆంధ్రప్రదేశ్ గా మారిందని అన్నారు . రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు .రామవరప్పాడు , ఎనికెపాడు ల వద్ద వంతెన నిర్మాణాలకు డిపియర్ లు ముఖ్యమంత్రి కి ఇచ్చినట్లు వెల్లడించారు. పోలవరం ఏలూరు కాలువ అనుసంధానం కు సంబంధించి టీడీపీ ప్రభుత్వం శాంక్షన్ చేసిన గత ప్రభుత్వం లో కార్య రూపం దాల్చని పరిస్థితి నెలకొందని చెప్పారు . గత పాలకుల తప్పిదాల వల్లే సమస్యలు వస్తున్నాయనీ అన్నారు . రానున్న రోజుల్లో మల్లవల్లి పారిశ్రామిక వాడ పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగనుందనీ...426 మంది పారిశ్రామికవేత్తలకు పాత ధరకే ప్రభుత్వం భూములు కేటాయించారనీ పేర్కొన్నారు .18 నుండి 24 నెలల్లో పరిశ్రమ స్థాపించకపోతే ఇచ్చిన భూములను వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు .త్వరలో అశోక్ లేలాండ్ కంపెనీ ప్రారంభం అవునందనీ ...యువత కు పెద్ద స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు . మోడల్ నియోజక వర్గం గా గన్నవరం నియోజకవర్గాన్ని చేసి తీరుతా పునరుద్ఘాటించారు . ఇది రాజకీయాలు చేయాల్సిన సమయం కాదనీ....అభివృద్ధి చేయాల్సిన సమయం అని స్పష్టం చేశారు.





వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం బార్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ సభ్యులు రూ.10 లక్షల విరాళం అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదుని ఉండవల్లి నివాసంలో కలిసి రూ.10 లక్షల చెక్కును అందిస్తున్న చిత్రం **వార్తా ప్రభ అమరావతి.**

# స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు టి-సాట్ ఆన్ లైన్ కోచింగ్

**అక్టోబర్ 21 నుండి జనవరి 31, 2025 వరకు ప్రసారాలు**

**122 రోజులు 224 గంటలు 448 పాఠ్యాంశ భాగాలు**

**దేశవ్యాప్తంగా 39,481 మంది యువతకు ప్రయోజనం**

**సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి**



**విజయవాడ, అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)**స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ భర్తీ చేసే పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల పోటీ పరీక్షలకు అన్ లైన్ కోచింగ్ అందించనున్నామని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 21వ తేదీ సోమవారం నుండి జనవరి 31వ తేదీ వరకు టి-సాట్ నెట్వర్క్ ఛానళ్ల ద్వార అన్ లైన్ కంటెంట్ అందించనున్నామన్నారు. స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ 2024 సెప్టెంబర్ ఆరవ తేదీన 39,481 జి.డి కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందని సీఈవో గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా నియామకం జరిగే కానిస్టేబుల్ ఉద్యోగాలలో 35,612 మంది పురుషులు, 3,869 మంది మహిళలకు అవకాశం లభించనుండగా తెలంగాణకు చెందిన 718 మందికి, ఆంధ్రప్రదేశ్ కు చెందిన 908 మంది యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అన్ని వర్గాల యువత కోసం టి-సాట్ ప్రత్యేక పాఠ్యాంశ ప్రణాళికను రూపొందించి ప్రసారం చేయాలని నిర్ణయించిందని, అందులో భాగంగానే పోటీ పరీక్షల కోసం నాణ్యమైన ఆన్ లైన్ కంటెంట్ అందిస్తున్నామని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. అరగంట నిడివి గల 448 ఎపిసోడ్స్ 224 గంటల్లో 112 రోజులు టి-సాట్ నెట్వర్క్ ఛానళ్లు, యూట్యూబ్, యాప్ ద్వార అందించనున్నామన్నారు. పోటీ పరీక్షలకు అవసరమయ్యే నాలుగు సబ్జెక్టులు జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ అండ్ అవేర్ నెస్, ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్ మరియు ఇంగ్లీష్ అండ్ హిందీ లాంగ్వేజ్ లలో కంటెంట్ అందించనున్నట్లు వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రసారాలు టి-సాట్ నిపుణ ఛానల్ లో సోమవారం సాయంత్రం ఐదు నుండి ఏడు గంటల వరకు, మరుసటి రోజు ఉదయం విద్య ఛానల్ లో ఐదు నుండి ఏడు గంటల వరకు రెండు గంటల చొప్పున నాలుగు పాఠ్యాంశ భాగాలు ప్రసారమౌతాయని సీఈవో వివరించారు.

**గ్రూప్-3 పోటీ పరీక్షలకు మరో రెండు గంటలు అదనం:**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నవంబర్ 17వ తేదీన జరిగే 1388 గ్రూప్-3 పోస్టుల పోటీ పరీక్షలకు పోటీ పరీక్షల కంటెంట్ ను మరో రెండు గంటలు అదనంగా అందించనున్నామని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు రెండు గంటల కంటెంట్ ప్రసారం చేస్తుండగా అక్టోబర్ 21వ తేది నుండి నవంబర్ 16వ తేది వరకు 27 రోజుల పాటు ప్రతి రోజు నాలుగు గంటల పాఠ్యాంశాలను ప్రసారం చేస్తున్నట్లు తెలిపారు. గంట నిడివిగల 108 గంటల కంటెంట్ ను నిపుణ లో సాయంత్రం ఏడు గంటల నుండి 11 గంటల వరకు, విద్యలో ఉదయం ఏడు నుండి తొమ్మిది గంటల వరకు మరియు రాత్రి ఎనిమిది నుండి 10 గంటల వరకు ప్రసారం చేస్తున్నట్లు సీఈవో వేణుగోపాల్ రెడ్డి వివరించారు. ఈ అవకాశాన్ని పోటీ పరీక్షలకు హాజరయ్యే యువత సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.



నూజివీడు రూరల్ మండలం, తుక్కులూరు గ్రామానికి చెందిన మండవ వెంకటరామయ్య ముని మనుమడు గుమ్మాలు దాటే కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణం మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థ సారథి హాజరై ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్న చిత్రం **-వార్తా ప్రభ, నూజివీడు.**



ముఖ్యమంత్రి సహాయ నిధికి మైత్రి మూవీస్ అధినేత ఎర్నేని నవీన్ రూ.25 లక్షలు, డాక్టర్ సోమరాజు రూ.5 లక్షలు విరాళం ఇచ్చారు. హైదరాబాద్ లో సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి ఆదివారం చెక్కులు అందించారు.- **వార్తా ప్రభ, అమరావతి**

# పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని.

**ఆచవరం,వింజరం, వేమవరప్పాడు గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపన.**



**కైకలూరు అక్టోబర్ 20(వార్తా ప్రభ)** ఏలూరుజిల్లా,కైకలూరు మండలం,వేమవరప్పాడు, వింజరం మరియు ఆచవరం గ్రామాల్లో పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాలు సందర్భంగా సిమెంట్ రోడ్ల నిర్మాణానికు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్, మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు. ఈ సందర్భంగా కామినేని గారు మాట్లాడుతూ,అనుకున్న రీతిలోనే కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపిస్తుంది. దానికి ప్రత్యక్ష నిదర్శనం ఈరోజు సీసీ రోడ్లు అలానే డ్రైనేజీ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తూ నిధులను మంజూరు చేస్తుంది. కావున ఏడాది గడిచేలోపే గ్రామాలు రూపు రేకలు మారిపోతాయాని అన్నారు. ఈ అభివృద్ధి చూసి గత ప్రభుత్వం సిగ్గు పడాలి అన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాతా హి సేవ పై మనందరిలో అవగాహన పెరగాలి

## -సినీ హీరో సుధీర్ బాబు




**విజయవాడ, అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛతా హి సేవ అనేది కేవలం వాక్ థాన్‌తో ముగిసిపోకుండా మనందరి నిత్య జీవితంలో ఒక భాగంగా కొనసాగాలని సినీ హీరో సుధీర్ బాబు పిలుపునిచ్చారు. ఆదాయ పన్ను శాఖ స్వచ్ఛతా హి సేవ లో భాగంగా ఆదివారం నిర్వహించిన వాక్ థాన్ ర్యాలీని ఉద్దేశించి ముఖ్య అతిధిగా బ్యాడ్మింటన్ క్రీడాకారుడు మరియు సినీ హీరో సుధీర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో విద్యార్ధులతో వాక్ థాన్ రన్ లో పాల్గొనటం సంతోషంగా ఉందని, వీళ్లందర్నీ చూస్తుంటే ఎంతో




ఎనర్జిటిక్ గా కూడా ఉందని తెలిపారు. మంచి ఉద్దేశ్యం కోసం మనందరం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్ తరాల కోసం ఒకడుగు ముందుకు వేసి మన ఇంటితోపాటు, పరిసరాలను, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛతా హి సేవ గురించి మన చుట్టుపక్కల వారికి, ఫ్యామిలీ మెంబర్స్ కి, ఫ్రెండ్స్ కి, తెలిసిన వారికి తెలియజెప్పాలన్నారు. నేను పుట్టి పెరిగింది విజయవాడలోనే అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విజయవాడ వీధులు అప్పటికి, ఇప్పటికి చూస్తే ఇప్పుడు చాలా క్లీన్ గా ఉన్నాయన్నారు. విద్యార్థులు ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొనటం చాలా సంతోషమన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొనాల్సిన బాధ్యత ఉందన్నారు. విజయవాడ ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ వీరేందర్ మెహెతా మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా రన్ ప్రచారంలో విద్యార్థులు పాల్గొనటం చాలా సంతోషదాయకం అన్నారు. హైద్రాబాద్ ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ సురేష్ బత్తిని మాట్లాడుతూ ప్రధాని మోదీ చొరవను ముందుకు తీసుకెళ్లడం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. స్వచ్ఛతా హి సేవ పై ప్రజలందరూ ఎంతో అవగాహన కలిగి, ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు. విజయవాడ ఆదాయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ కమిషనర్ శ్రీమతి సునీత బిల్లా మాట్లాడుతూ విద్యార్థులు భావి భారతదేశ పౌరులుగా వారు స్వచ్ఛమైన మరియు హరిత భారతదేశాన్ని రూపొందించడంలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనడానికి పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చిన విద్యార్థులను అభినందించారు. వాక్ థాన్ రన్ లాంటి కార్యక్రమాల వల్ల ప్రజల్లో అవగాహన పెంపొందే అవకాశం ఉందన్నారు. ముందుగా అందరి చేత స్వచ్ఛతా హి సేవ పై ప్రతిజ్ఞ చేయించారు.. అనంతరం సినీ హీర్ సుధీర్ బాబు వాక్ థాన్ రన్ ను బందర్ రోడ్డు లోని ఆదాయ పన్ను శాఖ కార్యాలయం నుండి జెండా ఊపి ప్రారంభించారు. అక్కడ నుండి మొఘల్ రాజ్ పురం ఆదాయ పన్ను శాఖ కార్యాలయం వరకు ఈ వాక్ థాన్ రన్ కొనసాగింది. కార్యక్రమంలో విజయవాడ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) డీజీ రాజేంద్ర చౌదరి, గుంటూరు ఆదాయపు పన్ను శాఖ అదనపు కమిషనర్ శ్రీమతి సుప్రియ, విజయవాడ ఆదాయపు పన్ను శాఖ జాయింట్ కమిషనర్ అభినయ. ఎన్, ఆదాయపు పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ దోనేపూడి విజయ్ బాబు మరియు ఆదాయపు పన్ను శాఖ అధికారులు శ్యామలాదేవి, ఈశ్వరరావు, రామ్ ప్రసాద్, రాఘవులు మరియు విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్ సీసీ విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.

# బెల్టు 'జోరు'

- మత్తులో జోగుతున్న పల్లెలు
- ప్రైవేటు దుకాణాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
- బెల్ట్ షాపులు వల్ల పెడదారి పడుతున్న యువత
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు ఎక్సైజ్ అధికారులు




**మైలవరం అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)** మైలవరం నియోజకవర్గం లో 'బెల్ట్' జోరు ఊపందుకుంది. మారుమూల గ్రామాలు సైతం మత్తులో జోగుతున్నా యి. పల్లెల్లో,తండాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. లైసెన్స్ మద్యం దుకాణాలు దక్కించు కున్న వ్యాపారులు ఇప్పటికే బెల్టు షాపులు నడపాలనుకుంటున్న వారితో బేరసారాలు మొదలుపెట్టారు. లక్ష కొట్టు బెల్ట్ షాపు పట్టు అంటూ బేరమాడుతు న్నట్లు తెలిసింది. కొన్నిచోట్ల రూ.1.50 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం. పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు పుట్టుకు రావడంతో మద్యం అలవాటు లేని యువత కూడా మద్యా నికి బానిసలు అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే చాలామంది మద్యానికి బానిసలుగా మారి అర్థాయుష్ తో చనిపోతు న్నారు. దీంతో చాలా కుటుంబాలు చిన్నా భిన్నమవుతున్నాయి. ఇదంతా కేవలం మద్యం ఏరులై పారడమే అని చెప్పడం ఏమాత్రం అతిశక్తి కాదు.:ఎన్టీఆర్ జిల్లా,మైలవరం నియోజకవర్గంలోని గ్రామాలు,తండాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధం గా షాపులు ఏర్పాటు చేసి అధిక ధరల కు విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. అనేక మంది బెల్టు షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబు లు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి పాల వుతున్నాయి. స్థానిక నియోజకవర్గంలో ని జి.కొండూరు మైలవరం,రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాల్లో 15 లైసెన్స్ డు మద్యం షాపులు ఉన్నాయి. వీటిలో రెడ్డిగూడెం మండలంలో రెండు, మైలవరం మండలంలో నాలుగు, జి.కొండూరు మండలంలో నాలుగు, ఇబ్రహీంపట్నంలో 5 మద్యం షాపులు ఉన్నాయి. ఒక్కొక్క మద్యం షాపు కు సుమారు 10 నుంచి 15 బెల్ట్ షాపులు ఉండే విధంగా మద్యం షాపుల నిర్వాహ కులు పాములు కదుపుతున్నట్లు సమా చారం. బెల్టు షాపు పెట్టుకోవడానికి ముందుగా షాపు యజమానులు లక్ష నుంచి లక్షన్నర వరకు డిమాండ్ చేస్తున్నట్లు ప్రాథమిక సమాచారం.



**పట్టించుకోని అధికారులు :** బెల్టు షాపుల ద్వారా ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం సమకూరుతోందనీ మరింత ఆదాయాన్ని పెంచుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బెల్టుషాపులను అంతర్గతంగా ప్రోత్సహిస్తోందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయం లో మహిళల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా ఎవరూ పట్టించుకోవ డం లేదు. అటు ఎక్సైజ్ శాఖ అధికారు లు కానీ ఇటు పోలీసులు కానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అధికారుల కనుసన్నల్లోనే:** వైన్స్ యజమానులు, ఎక్సైజ్ అధికారుల అండదండలతో మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూరా బెల్టు షాపులు నడుస్తున్నాయని మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి ఎక్కువ బెల్ట్‌షాపులు పెట్టి ఎక్కువ ధరకు అనధికారికంగా మద్యం అమ్ముతున్న ట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.

**బయట బడ్డీ కొట్టు లోపల మందుకొట్టు:** మైలవరం నియోజకవర్గంలోని గ్రామాల్లో పేరుకు బడ్డీ కోట్లు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. బడ్డీ కోట్లు లోపల సిట్టింగ్ ఏర్పాటు చేసి విచ్చల విడిగా మద్యం వ్యాపారం చేస్తున్నారు. మరోవైపు కొంత మంది సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్ లు ఏర్పాటు చేసుకుని బీర్లు,ఇతర బ్రాండ్ల తో కూడిన మద్యం విక్రయిస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు స్పందించి బెల్టు షాపులను కట్టడి చేయా లని ప్రజలు కోరుతున్నారు.

# గౌరీ ప్రసాద్ కు అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డు




**పెడన అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)**పెడన పట్టణానికి చెందిన విశ్వభారతి హై స్కూలు ప్రిన్సిపాల్ ఏ గౌరీ ప్రసాద్ డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డును అందుకున్నారు. కలాం జయంతి పురస్కరించుకుని ఆదివారం నాడు సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర క్రిస్టియన్ కాలేజ్, గుంటూరు నందు స్థానిక విశ్వ భారతి హై స్కూల్ పెడన కు చెందిన గౌరీ ప్రసాద్ కు ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఈ అవార్డును అందజేశారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందించినందుకు ప్రైవేట్ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేసినందుకు ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చినందుకు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొన్నందుకుగాను ఈ అవార్డు లభించినట్లు గౌరీ ప్రసాద్ తెలియజేశారు. గౌరీ ప్రసాద్ ని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అప్స స్టేట్ కౌన్సిల్ కో చైర్మన్ మేకల రవీంద్రబాబు ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డాక్టర్ నాగయ్య, ఎ సి కాలేజీ ప్రిన్సిపాల్ మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు లో సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ



**జి.కొండూరు:అక్టోబర్ 20, (వార్తా ప్రభ ప్రతినిధి)**పల్లె పండుగ కార్యక్రమం లో భాగంగా మండలంలోని కోదూరు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ వంగూరి ప్రసాద్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నే కోటి బాబు,గుడిపూడి శంకర్,పుల్లారు శ్రీనివాస్,మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరావు గేరా విజయ్ లతో కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.30 లక్షలు మంజూరు అయినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సి హెచ్ శ్రీనివాసరావు,గ్రామ సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజా ప్రతినిధులు ఎన్డీఏ కూటమి నాయకులు,గ్రామ పంచాయ తీ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి అక్టోబర్ 20 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలం పందువ గ్రామానికి చెందిన టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తిమోతి సోదరుని వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇంద్రభూపాల్ మండల నాయకులు, స్థానిక నాయకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# కోలాహలంగా అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవం

**గుంటూరు, అక్టోబర్ 20:(వార్తా ప్రభ ప్రతినిధి)** సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు ఎసి కళాశాల ప్రాంగణం లో ఏపీజె అబ్దుల్ కలాం ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవం కోలాహలం గా జరిగింది. సభ కు అధ్యక్షత వహించిన సంఘ గౌరవాధ్యక్షులు ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగానూ....పలు ఉన్నత రంగాల్లో నిష్ణాతులు గానూ తీర్చిదిద్దడంలో గురుదేవుల పాత్ర మురువలేనిదన్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ విద్యారంగానికి చెందిన వంద మంది అధ్యాపక, ఉపాధ్యాయులు పలువురు డైరక్టర్లను ఘనంగా సత్కరించడం జరిగింది. వీరిలో తెనాలి కి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు వి ఉమామహేశ్వరరావు, వెువ్వా సత్యనారాయణ, సైన్స్ సెంటర్ డైరక్టర్ రాయపాటి శివ నాగేశ్వరరావు ను సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ 1982-85 మధ్య కాలంలో తెనాలి లో ఈ ముగ్గురితో కలిసి తాను తెలుగు ఉపాధ్యాయుని గా పనిచేయడం తన అదృష్టంగా చెబుతూ ఆ ప్రాంత జర్నలిస్ట్ అబ్దుల్ హాకీం తో కలసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు డా. పి నాగయ్య, శాసనసభ్యులు నశీర్ అహ్మద్, విద్యావేత్తలు మలినేని పెరుమాళ్లు, కాటూరి వెంకటేశ్వరరావు, మేకల యవీంద్రబాబు, విల్సన్, ఏసి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె మోహన్, లా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి రాణి శ్రీ అమృతవర్షిణి తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

**● నిరసన కార్యక్రమం చేపట్టిన బిఆర్ఎస్ నాయకులు**



**అడ్డగూడూరు,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంలో వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి 15,000/- రూపాయలు ఇస్తానని , ఇప్పుడు వానాకాలం సీజన్ కు ఇవ్వలేమని తప్పించుకుంటున్నారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాకి త్వరలోనే రైతులు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్క హామీ ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా రైతులకు రైతు భరోసాను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, దర్శనాల అంజయ్య,చిప్పలపల్లి మహేంద్ర నాథ్, పూలపల్లి జనార్దన్ రెడ్డి, చౌగని సత్యం గౌడ్, గూడెపు పరమేష్, ఇటికాల కుమారస్వామి, మందుల కిరణ్, మద్ది సోమయ్య, గూడెపు నరేష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇంద్రనగర్ లో బోరు మోటర్ ను ప్రారంభించిన వడ్డేపల్లి



**కూకట్ పల్లి,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ లో ఇంద్రనగర్ బస్తీ వాసుల కోరిక మేరకు గత నెల క్రితం బస్తీలోని హనుమాన్ ఆలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బోర్ వేయించారు. ఆదివారం వడ్డేపల్లి నర్సింగరావు చిత్రపటానికి పూలమాలవేసి బోర్ మోటార్ ను వారు ప్రారంభించారు,ఇంద్రనగర్ బస్తి వాసుల నీటి కష్టాలను దూరం చేసినందుకు వడ్డేపల్లి రాజేశ్వరరావు కి కార్మికులు ధన్యవాదాలు తెలియజేసి అనంతరం ఘనంగా సన్మానించారు. మేము అడగంగానే మా యొక్క విన్నపాన్ని మన్నించి తమకు సహాయం చేసినటువంటి వడ్డేపల్లి రాజేశ్వరరావు కి రుణపడి ఉంటామని బస్తివాసులు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వం కి మానవత్వం లేదు

**● పాత రాజరాజేశ్వరి పేటలో ఇల్లు ఖాళీ చేయాలంటూ రైల్వే శాఖ చేత ఆదేశాలు చేయించిన కూటమి ప్రభుత్వం ● బుడమేరు వరద కారణంగా సర్వం కోల్పోయి నిరాశ్రయులైన వారిని ఈ ఆదేశాలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. ● బాధితులకు అండగా విజయవాడ ఎంపీ చిన్ని ఉండాలి ● వైసీపీ రాష్ట్ర నాయకులు పోతిన వెంకట మహేష్**






**విజయవాడ పశ్చిమ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** రైల్వే కి ప్రత్యేక స్థలం చూపిస్తుంటే రైల్వే అధికారులు తిరస్కరిస్తున్నారు .. దీనిపై ఎంపీ చిన్ని తక్షణం కేంద్రం తో మాట్లాడాలి.. రైల్వే శాఖ అధికారులు ప్రత్యామ్నాయ స్థలం తీసుకునేటట్లు ఒప్పించాలి..రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి కేంద్రంతో మాట్లాడించాలని వైసీపీ రాష్ట్ర నాయకులు పోతిన వెంకట మహేష్ డిమాండ్ చేశారు. రాజరాజేశ్వరి పేటలో ఇల్లు ఖాళీ చేయాలని దండోరా వేయించడం, చేయకపోతే అధికారులు చర్యలు తీసుకుంటారంటూ చెప్పడం సరైనది కాదు.. గత జగన్ మోహన్ రెడ్డి పాత రాజరాజేశ్వరి పేట ఉండే వారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలని భావించారు.. మేము పాత రాజరాజేశ్వరి పేట ప్రజల తరఫున పోరాటం చేస్తాం.. గతంలో చేసాం ఇప్పుడు కొనసాగిస్తాం. వారాలబ్బాయి సుజన చౌదరి కి ఇక్కడ సమస్య తెలీదు.. హైదరాబాద్ ఢిల్లీలో ఉండే వ్యక్తికి ఇక్కడ సమస్యలు తెలియదు.. స్థానిక నేతలకి సమ-స్యలు తెలుస్తాయి ప్రజలు కూడా ఆలోచించాలని పోతిన అన్నారు సోమవారం జరిగిన ధర్నాలో పాత రాజరాజేశ్వరి పేట ప్రజలకి ఇప్పుడు మేము అండగానే ఉంటామని పోతిన బాధితులకు భరోసా ఇచ్చారు.

# వివాహ శుభాకాంక్షలు



**గుంటూరు, అక్టోబరు 20 (వార్తాప్రభ) :** సీనియర్ ఫొటో జర్నలిస్ట్ శ్రీ వి వి ఆర్ ఉమామహేశ్వరరావు (ఆంధ్రజ్యోతి) శ్రీమతి శరవణ భవకుమారి దంపతుల కుమార్తె చి.ల.సౌ. చంద్రిక ......బళ్లారి వాస్తవ్యులు శ్రీ కాకర్లపర్తి రాధాకృష్ణ – శ్రీమతి విద్య దంపతుల కుమారుడు చి.అనూప్ ల వివాహం ఆదివారం రాత్రి గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు ఎం హెచ్ ఆర్ కన్వెన్షన్ లో వైభవోపేతంగా జరిగింది. జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు, వివిధ రంగాల, రాజకీయ పక్షాల కు చెందిన పలువురు మరియు సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



నూజివీడు రూరల్ మండలం, రావిచెర్ల గ్రామానికి చెందిన లావు మధుసూదన్ రావు (చిట్టయ్య) దశదినకర్మ (రోజు) కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణం మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన చిత్రం

**–నూజివీడు,అక్టోబరు 20 (వార్తాప్రభ) :**

# నేటి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" రద్దు

**● పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు**

**విజయవాడ పశ్చిమ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** ప్రతీ సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నేడు 21వ తేదీ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నేపథ్యంలో అధికారులు మరియు సిబ్బంది బందోబస్త్ విధులలో ఉన్నందున 21.10.2024 తేదీ, సోమవారం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు నిర్వహించు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగింది. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# రేవంత్.. నువ్వు రాహుల్ కాంగ్రెస్‌లో లేవా? : ఎంపీ లక్ష్మణ్

**ఢిల్లీ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని రాహుల్ గాంధీ కొంగ జపం చేస్తున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. రాహుల్ గాంధీ వెంటనే అశోక్ నగర్‌కు రావాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో అశోక్‌నగర్‌లో అభ్యర్థులను లాఠీలతో కొడుతున్నారు. వారి తలలు పగులగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆదివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..'ఎన్నికల ముందు రాహుల్ గాంధీ అశోక్ నగర్ సిటి లైబ్రరీకి వచ్చి అరచేతితో వైకుంఠం చూపించారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని రాహుల్ కొంగ జపం చేస్తున్నారు. గ్రూప్–1 అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు.యువత చేస్తున్న డిమాండ్‌ను అర్థం చేసుకోవాలి. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కుట్రలు పన్నుతున్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ గురించి సంచలన నిజాలు.. తినే ముందు తెలుసుకోండి..








డ్రాగన్ ఫ్రూట్. ఈ పండుకు ప్రస్తుతం మార్కెట్‌లో భలే డిమాండ్ ఉంది. ప్రతి ఒక్కరూ ఈ పండు గురించి తెలుసుకొని తినడం మొదలుపెట్టారు. సెంట్రల్ అమెరికాలో ఎక్కువగా లభించే ఈ పండును.. ఈ మధ్య కాలంలో మన భారత దేశంలో విరివిగా పండిస్తున్నారు. అందుకే మార్కెట్లో కూడా దీని సేల్స్ అమాంతం పెరిగిపోయాయి. రెడ్, వైట్, పింక్, ఎల్లో కలర్స్‌లో లభించే పండుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఆ పండును తినే ముందు.. ఆ పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి, తినడం వల్ల ఏమైనా సమస్య వస్తుందా, ఎలా తినాలి, ఎంత మోతాదులో తినాలి అనేది ఈరోజు తెలుసుకుందాం.డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండడంతో జీర్ణక్రియను వేగవంతం చేసి, శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. ఈ పండులో ఎక్కువ మె-ొత్తంలో నీరు ఉండడం వల్ల.. ఇది వెంటనే అరిగిపోతుంది. ఇది వృద్ధాప్య లక్షణాల నుంచి రక్షించడంతో పాటు రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉన్న ఈ పండు ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తుంది.

**బరువు తగ్గేందుకు ఉపయోగపడుతుంది..** డ్రాగన్ ఫ్రూట్‌లో చాలా తక్కువ మొత్తంలో క్యాలరీలు ఉంటాయి. అలాగే ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండడం వల్ల.. ఈ పండు తినడం వల్ల ఆకలి తొందరగా వేయదు. దీంతో బరువు నియంత్రణలో ఉండడంతో పాటు బరువు తగ్గాలనుకునేవారు సులువుగా బరువు తగ్గొచ్చు. అలాగే ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు కొవ్వును కరిగిస్తుంది. దీంతో బరువు అదుపులో ఉంటుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది ఈ డ్రాగన్ ఫ్రూట్‌లో బీటా–సానిన్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిక్ యాసిడ్, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. కావున ఈ పండు తినడం ద్వారా డయాబెటిక్ రోగుల్లో ఉండే పోషకాల లోపాన్ని తగ్గించుకోవచ్చు. అలాగే ఈ పండులో గ్లిసెమిక్ సూచిక చాలా తక్కువగా ఉంటుంది. దీంతో ఈ ఫ్రూట్ తింటే డయాబెటిక్ రోగుల్లో షుగర్‌ను నియంత్రించొచ్చు. దీంతో పాటు ఇందులో పుష్కలంగా లభించే విటమిన్–సీ కారణంగా **రోగ నిరోధక శక్తి పెరుగుతుంది..** గుండె ఆరోగ్యానికి.. గుండె జబ్బులకు ప్రధానమైన కొలెస్ట్రాల్ ఎల్‌డిఎల్. అయితే డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల.. గుండె జబ్బులకు ప్రధానంగా కారణమయ్యే ఈ ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. దీంతో గుండె సమస్యలకు చెక్ పెట్టొచ్చు. గుండె సమస్యలు ఉన్న వారు.. డ్రాగన్ ఫ్రూట్‌ను రోజూ తినడం ద్వారా మంచి ఫలితాలను పొందొచ్చు. ఎముకల బలపడడానికి.. ఎముకలు బలంగా ఉండాలంటే క్యాల్షియం తప్పనిసరిగా ఉండాలి. దీంతో పాటు కొన్ని పోషకాలు కూడా అవసరం. అయితే ఈ డ్రాగన్ ఫ్రూట్‌లో కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం వంటి పోషక విలువలు చాలా ఉన్నాయి. ఇవి తినడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. రోజూ తింటే కీళ్ల సమస్య కూడా దూరం అవుతుంది. రక్తపోటు నియంత్రణకు... ప్రస్తుతమున్న గజిబిజి కాలంలో రక్తపోటు అనేది ప్రధానమైన సమస్య. చాలా మంది అధిక రక్తపోటుతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వ్యక్తులు రోజూ ఈ డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల.. రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్త ప్రసరణ అనేది సాధారణంగా జరుగుతుంది.



# విజయవాడ పరిసర ప్రాంతాలలో ఉన్న "స్టెప్" మిత్రులకు ఆహ్వానం - డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు



**విజయవాడ, అక్టోబరు 20 (వార్తాప్రభ) :** 21-10-2024 సోమవారం మరియు 22-10-2024 మంగళ వారం తేదీలలో రెండు రోజులు విజయవాడ పటమటలో ఉన్న త్రివేణి మహిళా డిగ్రీ కళాశాల ఆవర ణలో విద్యార్థులకు పబ్లిక్ స్పీకింగ్ శిక్షణా కార్యక్రమము మరియు 23, 23,25,26 తేదీ ( బుధ,గురు, శుక్ర, శని వారా లలో) విజయ వాడ లయోలా కళాశాలలో డిగ్రీ విద్యార్థులతో ఇంటరాక్షన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో " స్టెప్" సమన్వయ కర్తలు ప్రొఫెసర్ అరవింద్,ప్రొఫెసర్ విజయకుమార్, ప్రొఫెసర్ అబ్బయ్య, ఆలపాటి నాగేశ్వర్ రావు, ఏ ధర్మా రెడ్డి, డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు విజయవాడలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటున్నా రన్నారు. కావున విజయవాడ, మంగళగిరి ప్రాంతాలలో ఉన్న "స్టెప్" మిత్రులు ఎవరైనా మరియు ఆసక్తి కలవారు పాల్గొన దలిస్తే తనను సంప్రదించాలని ప్రముఖ సైకాలజిస్ట్ డా. ప్రత్యూష సుబ్బారావు (90306 44440) ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల..



**కాకినాడ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** ఉమ్మడి గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని తెలుగుదేశం పార్టీ ఖరారు చేసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాఖశేఖర్ పేరును టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆదివారం ప్రకటించారు. పేరాబత్తుల రాజశేఖర్ తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఒక దశలో రూరల్ ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించినా కూటమి పొత్తులో భాగంగా జనసేన పార్టీకి కేటాయించడంతో జనసేన పార్టీ ఎమ్మెల్యే పంతం నానాజి గెలుపునకు కృషి చేశారు. నాడు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీమేరకు పేరాబత్తులకు ఎమ్మెల్సీ టిక్కెట్ కేటాయిస్తూ ప్రకటన జారీ చేశారు. పేరాబత్తులను పలువురు అభినందించారు.

# భరోసా కల్పించలేకపోతున్న కూటమి ప్రభుత్వం.. నిరాశలో కేడర్

**జగ్గయ్యపేట అక్టోబరు 20 (వార్తాప్రభ) :** నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కార్యకర్తలకు భరోసా కల్పించలేకపోతుందని చర్చ జోరుగా సాగుతుంది. ఇటీవల జరిగిన ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లోకి వెళ్లి విజయం సాధించిన కూటమి ప్రభుత్వం సొంత కార్యకర్తలను అన్యాయం చేసిందని జగ్గయ్యపేట నియోజకవర్గంలో జోరుగా చర్చ సాగుతోంది. ఇసుక మద్యం మట్టితోలకాలలో ఇంకా అనేక రకమైన వ్యాపారాలలో పక్క పార్టీ నుంచి వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని 10- 15 సంవత్సరాల గా పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఎటువంటి న్యాయం జరగడం లేదని తెలుగుదేశం కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయకుల ఇళ్ళకి వెళ్లి కార్ల డోర్లు తీసి ఇంటిముందు కాపలాగా ఉండే కొంతమందికి మాత్రమే పనులు జరుగుతున్నాయని నియోజకవర్గ వ్యాప్తంగా గుసగుసలు వినపడుతున్నాయి. ఉదాహరణగా ఇటీవల జరిగిన ఎన్నికలలో జగ్గయ్యపేట పట్టణంలోని 39వ బూత్ 329 మెజార్టీ సాధించింది కానీ నాయకులు రైతు బజార్లో ఒక కూడా కౌంటర్ కేటాయించలేదు. కనీసం బూతు ఇంచార్జికి కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదు. ఇటీవల వరదలు వచ్చి ఆర్టీసీ కాలనీ వాసులు నష్టపోతే ప్రభుత్వ నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదు. మరియి ఎమ్మెల్యే కార్యాలయంలో కొంతమంది స్వార్థపరులైన పి ఏ ల కారణంగా శాసనసభ్యులకు చెడ్డ పేరు వస్తున్న ఎమ్మెల్యేలు దృష్టి సారించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏమైనా అడిగితే పార్టీకి శత్రువుగా చూస్తున్నారని ఇన్చార్జి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయచేసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్ బాబు, ఇలాంటి సమ-స్యలపై దృష్టి సారించాలని. నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ట కోసం పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తించాలని నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

# ఐక్యతతోనే హక్కుల సాధన

**● టియుసిఐ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఛార్లెస్ జార్జ్**



**విజయవాడ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :**కార్మిక, కర్షక సంఘాల ఐక్యతతోనే హక్కులను సాధించుకోగలుగుతామని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఛార్లెస్ జార్జ్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఆదివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో టియుసిఐ ఏపి కమిటీ 5వ మహాసభకు ఆయన ముఖ్యవక్తగా విచ్చేసి మాట్లాడారు. కార్పొరేట్ అనుకూల చట్టాలకు వ్యతిరేకంగా సంఘటిత ఉద్యమాలు అవసరమన్నారు. వ్యవసాయ రంగంలో నల్లచట్టాలను, పారిశ్రామిక రంగంలో నాలుగు లేబర్ కోడ్ లను కార్మిక, కర్షక ఐక్యత పోరాటాల ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఆంధ్రుల హక్కైన, విశాఖ స్టీల్ ప్లాంట్ ని పోరాటాల ద్వారా సాధించుకున్నామని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడి సాధించాలన్నారు. కార్మికుల హక్కులు, చట్టాలు అన్ని కూడా కార్మికుల సంఘటిత పోరాటాల ద్వారానే సాధించగలిగామని గుర్తు చేశారు. పాలకవర్గాల భిక్షతో హక్కులు సాధించలేదని, వారి దయా దాక్షిణ్యాలతో అమలు కావని ఆవేదన వ్యక్తం చేశారు. టియుసిఐని బలోపేతం చేసుకుంటూనే, ఐక్యకార్యాచరణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. బిజెపి మూడోవసారి మైనార్టీ సీట్లతో అధికారంలోకి వచ్చిన కూడా తన విధానాలను మార్చుచేసుకోలేదని, కార్పొరేట్ ల సేవలో పునీతమౌతుందని, ప్రజలను విస్మరించించని ఏద్దేవా చేశారు. సంఘటిత పోరాటాలతో బిజెపి మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సభకు పోలవరపు కృష్ణా అధ్యక్షత వహించారు. హాజరైన ప్రతినిధులందరు యూనియన్ బలోపేతానికి తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా నూతన కమీటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పోలవరపు కృష్ణా, సహాయకార్యదర్శిగా కంభంపాటి రాము, అధ్యక్షుడుగా యం. ప్రసాద్, ఉపాధ్యక్షుడు మరీదు మహేష్, కోశాధికారిగా గానుగపాటి ప్రసన్న, సభ్యులుగా శ్రీ సంధ్యా, కుమారి, కొప్పుల విజయ్ బాబు ఎన్నుకోబడ్డారు. సభలో లిబరేషన్ నాయకులు కళ్యాణ్ కృష్ణా తన సందేశాన్ని అందించారు. సభలో అరుణోదయ కళాకారుడు జి. శ్రీను పాటలను అలరించారు.

# హాస్టళ్ల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి..

● మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం






**గుడివాడ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** ప్రభుత్వ హాస్టళ్ల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలనీ మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక నాగవరప్పాడు –లింగవరం రోడ్‌లో ఉన్న సాంఘీక సంక్షేమ శాఖ కళాశాల, వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్య సమస్యలను విద్యార్థులతో చర్చించారు. ఈ క్రమంలో వసతి గృహం శ్లాబు చెమ్మగా ఉండటాన్ని గమనించిన న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం.. భవనంలో గల లోపాలను గుర్తించి తక్షణమే వాటిని మరమ్మత్తులు చేయించాలనీ సిబ్బందికి సూచించారు. అలాగే ఇక్కడ స్థితిగతులపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ శాఖ గుడివాడ వారి ఆధ్వర్యంలో దీన్ దయాల్ స్పర్శ్ యోజన స్కాలర్‌షిప్ పరీక్ష..



**గుడివాడ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** భారత ప్రభుత్వం తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా దీన్ దయాల్ స్పర్శ్ యోజన క్రింద 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించారు. స్థానిక రాజేంద్రనగర్ లోని విద్యాలయ పబ్లిక్ స్కూల్ నందు కైకలూరు పోస్టల్ ఇన్స్పెక్టర్ కే సురేష్ కుమార్ ఆధ్వర్యం లో ఈ ప్రతిభా పరీక్ష జరిగింది. ఈ పరీక్షలో పట్టణం లోని సుమారు 200 మంది వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. జనరల్ నాలెడ్జ్ కరెంట్ అఫైర్స్ నందు జరిగే ప్రథమ స్థాయి పరీక్షలు ఉత్తీర్ణులు అయినవారికి స్టాంప్స్ సేకరణ పై ద్వితీయ స్థాయి ప్రాజెక్టు వర్క్ నిర్వహిస్తారని, దీనిలో కూడా అర్హత పొందిన విద్యార్థినీ విద్యార్థులకు సంవత్సరానికి 6000 రూపాయలు భారత ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా ప్రతిభా స్కాలర్‌షిప్ ఇవ్వటం జరుగుతుందని సూపరింటెండెంట్ అప్పారావు తెలిపారు. ఈ పరీక్ష తమ స్కూల్ నందు నిర్వహించుటకు అనుమతి ఇచ్చిన విద్యాలయ స్కూల్ యాజమాన్యానికి మరియు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ బాలాజీ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు, ఉద్యోగులు, విద్యాలయ స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సామూహిక శ్రీ లక్ష్మీగణపతి హోమం..

**గుడివాడ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్ లో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వరస్వామి వారీ దేవ్థానంలో ఆదివారం ఆశ్వయుజ మాసం బ హుళ చవితి సంకటహర చతుర్థి పర్వది నము సందర్భంగా శ్రీ స్వామి వారి ఆల య ఆవరణలో సామూహిక శ్రీ లక్ష్మి గణపతి హోమం పూజా కార్యక్రమం దేవస్థాన అర్చక బృందము వారిచే అత్యంత వైభవముగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క హోమం పూజా కార్యక్రమములో 93మంది దంపతులు పాల్గొన్నారు. మరల ఈ యొక్క హోమం పూజా కార్యక్రమం తేదీ 19.11.2024 మంగళవారం కార్తీక మాసం లో జరుగునని దేవస్థానం కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ శాయన రాజేష్ లు ఈ సందర్భంగా తెలియజేశారు.





# ఇది మంచి ప్రభుత్వం అనడానికి.. ప్రత్యక్షంగా ఎన్నో నిదర్శనాలు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● రూ.3.27 కోట్ల నిధులతో నియోజకవర్గంలోని ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తుల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము

● దేవుడులా గుడివాడ ప్రజల నీటి కష్టాలపై స్పందించిన.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రుణపడి ఉంటాం..





**గుడివాడ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** ఇది మంచి ప్రభుత్వం అనడానికి ఎన్నో నిదర్శనాలు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని.. రాష్ట్ర అభివృద్ధి.. ప్రజల మంచి కోసం.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పోటీపడి పనిచేస్తున్నారు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో.. గుడివాడ నియోజకవర్గంలోని 43 గ్రామాల్లో ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు నిదులు మంజూరయ్యాయి. నందివాడ మండలంలోని అంబేద్కర్ నగర్, నందివాడ, జొన్నపాడు, గండేపూడి, పోణుకుమాడు గ్రామాల్లో.. ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తు పనులకు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే రాము శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని 43 గ్రామాల్లో ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు డిఎంఎఫ్ నిధులు రూ.91లక్షలు.. జిల్లా పరిషత్ నిధులు రూ.1.36 కోట్లు మంజూరయ్యాయని.. మరో కోటి రూపాయల ప్రభుత్వ నిధులు మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే రాము వెల్లడించారు. ప్రజల శ్రేయస్సు కోసం చంద్రబాబుతో.. పోటీ పడుతూ పవన్ కళ్యాణ్ కష్టపడుతున్నారని కొనియాడారు. దేవుడిలా స్పందించి గుడివాడ ప్రజల నీటి కష్టాలను పరిష్కరించిన పవన్ కళ్యాణ్ కు రుణపడి ఉంటామన్నారు. రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించిన గుడివాడ ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా తాను కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, ఎంపిడిఓ మల్లీశ్వరి, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, పార్టీ నాయకులు చాట్రగడ్డ రవి, ఏసు పాదం, సర్పంచ్ రాధాకృష్ణ, యార్లగడ్డ రవి, ఉప్పల వెంకటేశ్వరరావు, సింగవరపు ప్రభాకర్, సుబ్రహ్మణ్యం.. తమిరిశ టిడిపి నాయకులు తోట నాగరాజు, పిల్ల సాల్మన్ రాజు, మద్దాల కరుణాకర రావు, తోట వెంకటేశ్వరరావు, అర్జున రావు, కంచర్ల సుధాకర్, ఇస్సాకు, ఎల్.వి.ఆర్, తోట రవి.. నందివాడ టిడిపి నాయకులు వేములపల్లి వెంకటేశ్వర కోదండరామయ్య, దారం శ్రీనివాసరావు, సీతయ్య, రాధాకృష్ణ, నెరుసు నాగరాజు, మందపాటి నాగరాజు, గండి సత్యనారాయణ, వీర్ల శివ, ఏడుకొండలు.. జొన్నపాడు గ్రామ టిడిపి నాయకులు మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కొల్లారెడ్డి అంజిరెడ్డి, కొల్లారెడ్డి బాబి, గూడపాటి వెంకటేశ్వరరావు, మల్లారెడ్డి రాఘవరెడ్డి, రవిబాబు, బొడ్డు సుబ్బయ్య, రేమల్లి సురేష్, దేశమాల శేఖర్, మేకల నాగరాజు.. పోణుకుమాడు గ్రామ టిడిపి నాయకులు మరడాని శ్రీను, సింహాచలం, రవికిరణ్, బండి సురేష్, దాసర హరికృష్ణ, ఘంటసాల మారయ్య.. కూటమి పార్టీల నాయకులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ వారీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**గుడివాడ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కీర్తిశేషులు మరీదు కృష్ణ మోహన్ జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థము వారి కుటుంబము రోహిణి కు మార్ సౌజన్యముతో మెగా మెడి కల్ క్యాంపు ఉచితముగా 17వ వార్డులో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం వద్ద నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా మాజీ గుడివాడ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస్, జగన్మోహన్ మరియు సురేంద్రబాబు, గుత్తా శివరామ కృష్ణ, సునీల్ లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ దండమూడి జయలక్ష్మి , సంస్థ ఫౌండర గుప్త రమేష్, మానవతా సంస్థ ప్రెసిడెంట్ అన్నపురెడ్డి గోపి రెడ్డి, సంస్థ చైర్మన్ వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ సీతారామస్వామి, క్యాంపు కోఆర్డినేటరు గంట చంద్రశేఖర్, చలువది మోహన్ రావు, మెరుగు మాల బ్రహ్మయ్య కోన రామారావు ఈడే శ్రీనివాస్ బి. రాధాకృష్ణ సామి రామ్మోహన్రావు రాధా నళిని చంద్రాల తరుణ్, లక్ష్మయ్య, నళిని రామచంద్ర రావు లు పాల్గొని సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎనికెపాడు వారు ఉచితముగా కార్డియాలజీ విభాగంలో ఆర్థోపెడిక్ విభాగంలో జనరల్ విభాగంలో న్యూరాలజీ భాగంలో నిష్ణాతులైన డాక్టర్ల పర్యవేక్షణలో డాక్టర్ శివశంకర్ గారి ఆధ్వర్యంలో పరీక్షలు 300 పైగా రోగులను పరీక్షించి ఉచితముగా మందులు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో పంపిణీ చేయబడినది. అలాగే ఈ కార్యక్రమానికి గుడివాడ లైన్స్ క్లబ్ వారు సహాయముగా కంటి పరీక్షలు ఉచితముగా చేసి కళ్ళజోళ్ళు సుమారుగా 100 మందికి ఏర్పాటు చేయడమైనది. లైన్స్ క్లబ్ నిర్వాహకులు కంటి పరీక్షలు చేసి క్లబ్ యొక్క క్యాబినెట్ కిషోర్ వై వి కృష్ణారావు సతీష్ వేణు శ్రీమన్నారాయణ ఇతర సభ్యులు విచ్చేసి సహకారం అందించారు.

# పల్లె పండగ ద్వారా విరివిగా గ్రామాల అభివృద్ధికి శ్రీకారం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● రూరల్ మండలం మల్లయ్యపాలెంలో 'పల్లె పండుగ' లో పాల్గొన్న ఎమ్మెల్యే.. ● రూ.1.47 కోట్లతో సీసీ రోడ్ల అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,అక్టోబరు 20 (వార్తాప్రభ) :** పల్లె పండుగ వారోత్సవాల ద్వారా గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలం మల్లయ్య పాలెం గ్రామంలో నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము ఆదివారం పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా గ్రామస్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము.. భవిష్యత్తులో గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా రూ.1.47 కోట్లతో గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూటమి పార్టీల నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన పల్లె పండుగ సభలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడారు.. ప్రజల సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండగ వారోత్సవాలు విజయవంతంగా జరగడం సంతోషకరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల వ్యవధిలో గ్రామాల్లో నాలుగున్నర వేల కోట్ల నిధులతో గ్రామ గ్రామాన.. అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనలో గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు గురించి ఎంత మాట్లాడిన తక్కువే అవుతుందన్నారు. చేతకాని సైకో పాలనతో పంచాయతీ వ్యవస్థ సర్వనాశనం అయ్యిందని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భ్రష్టు పట్టిన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి , ఎండిఓ విష్ణు ప్రసాద్, పంచాయతీరాజ్ A.E సూరిబాబు, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, సమ్మెట బ్రహ్మాజీ, ఉంగరాల మురళి, ధర్మ తేజ, వడ్డాది పిచ్చియ్య, D రవి, మల్లికా బేగం, నూర్, పలువురు కూటమి పార్టీల నాయకులు.. పలు శాఖల అధికారులు.. స్థానిక ప్రజలు పాల్గొన్నారు.









Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188